TEL: T/TG/ 2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు    తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 88 | శుక్రవారం15-11-2024 | పేజీలు : 5 | వెల :4/-

## ప్రధాని మోడీకి డొమినికా దేశపు అత్యున్నత పురస్కారం



**రోసో:** కరేబియన్ దేశమైన డొమినికా దేశం గురువారం ఆ దేశ అత్యున్నత పురస్కారం 'కామన్వెల్త్ ఆఫ్ డొమినికా' అనే పురస్కారాన్ని భారత ప్రధాని నరేంద్ర మోడీకి ప్రకటించింది. కోవిడ్-19 మహమ్మారి కాలంలో భారత్ అందించిన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డును ప్రకటించారు. 2021 ఫిబ్రవరి నెలలో దాదాపు 70,000 డోసుల 'ఆస్ట్రాజెన్కా కొవిడ్-19 వ్యాక్సిన్ ను ఇండియా, డొమినాకా దేశానికి పంపింది.
ప్రధాని మోడీకి ప్రకటించిన ఈ అవార్డును డిమినికా అధ్యక్షుడు సిల్వానీ బర్టన్ ఇండియా-కారికోమ్ సమాశంలో ప్రదానం చేస్తారు. అది గయానాలోని జార్జ్ టౌన్ లో నవంబర్ 19 నుంచి జరుగనుంది.

## వేషంతో యోగి అయిపోతారా?..ఆదిత్యానాథ్‌కు అఖిలేష్ చురకలు



**న్యూఢిల్లీ :** యోగి కావడానికి కేవలం వస్త్రధారణ సరిపోదని, ఆలోచనలు ప్రధానమని సమాజ్‌వాది పార్టీ నేత అఖిలేష్ యాదవ్ వ్యాఖ్యానించారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యానాథ్‌ను దృష్టిలో పెట్టుకుని ఈ పరోక్ష దాడికి దిగారు. పేరుకు ముందు యోగి పదం తగిలించుకుంటే, లేదా సన్యాసి వేషం కడితే యోగి అయిపోతారా? అని ప్రశ్నించారు.
యుపి అసెంబ్లీ ఉప ఎన్నికల నేపథ్యంలో ఫూల్పూర్‌లో గురువారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో అఖిలేష్ యాదవ్ ప్రసంగించారు. ఇక్కడి ముఖ్యమంత్రి ఇక గద్దె దిగే రోజు ఎంతో దూరంలో లేదని కూడా వ్యాఖ్యానించారు. ఇక్కడి ప్రభుత్వానికి నూకలు చెల్లాయనే విషయం ప్రజలకు తెలుసునని , యోగి ఇప్పుడు పలు విధాల చక్రబంధంలో చిక్కారు.
ఆయనకు బిజెపి ఢిల్లీ నాయకత్వానికి పడటం లేదన్నారు. మహారాష్ట్ర

మిగతా 2లో

# మీ భవిష్యత్తునే రాష్ట్ర భవిష్యత్తుగా చూస్తాం


- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- ప్రభుత్వాన్ని కూల్చడంపైనే బీఆర్ఎస్ దృష్టి పెట్టింది
- కేటీఆర్ గురించి మాట్లాడాలంటే చాలా మాట్లాడొచ్చు
- మీరు అధికారం కోల్పోయినప్పుడల్లా అమాయక ప్రజలను రెచ్చగొడుతున్నారు.
- ప్రభుత్వ వైఫల్యం ఏమిటో కేటీఆరే చెప్పాలి
- కుల గణన విప్లవాత్మక నిర్ణయం



**హైదరాబాద్ :** మీ భవిష్యత్తు.. రాష్ట్ర భవిష్యత్తుగా ప్రజా ప్రభుత్వం చూస్తుంది. ఎన్ని ఒడిదుడుకులు అయినా ఎదుర్కొంటాం.. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎన్ని కోట్లయినా ఖర్చు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు వెల్లడించారు. గురువారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగిన బాలల దినోత్సవ వేడుకల కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "భవిష్యత్తు ఈ రోజు కోసం సిద్ధపడే వారిదే" అని చెప్పిన మహనీయుడు పండిట్ జవహర్లాల్ నెహ్రూ ఆలోచనలను ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ముందుకు తీసుకుపోతున్నదని అన్నారు.

## 'ఆర్‌ఆర్‌ఆర్' లా రఘురామ సంచలనాలు సృష్టించాలి: చంద్రబాబు

- మహా ప్రచారంలో చంద్రబాబు
- 16న ముంబయి వెళ్లనున్న టీడీపీ అధినేత
- ఉప ముఖ్యమంత్రి పవన్ కూడా అక్కడే
- రెండు రోజుల పాటు జనసేనాని ప్రచారం
- ఎన్‌డీఏ కూటమి పెద్దలతో మంతనాలు



**అమరావతి:** 'ఆర్ఆర్ఆర్' ఎంత సంచలనం సృష్టించిందో.. రాజకీయాల్లో డిప్యూటీ స్పీకర్ రఘురామ అంత సంచలనాలు సృష్టించాలని సీఎం చంద్రబాబు అన్నారు. : ఏపీ ఉపసభాపతిగా ఉండి నియోజకవర్గ ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు స్పీకర్ అయ్యన్న పాత్రుడు ప్రకటించారు. అనంతరం చంద్రబాబు,పవన్ కల్యాణ్ లు రఘురామ కృష్ణరాజును స్పీకర్ పోడియం వద్దకు తీసుకెళ్లి ఆ స్థానంలో కూర్చొబెట్టారు.. ఈ సందర్భంగా రఘురామ ముఖ్యమంత్రి పాదాలకు నమస్కరించారు.. డిప్యూటీ స్పీకర్ గా ఎన్నికైన ఆయనను మంత్రులు , కూటమి సభ్యులు అభినందించారు..
ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, "నాటునాటు పాట ఎంత పాపులర్ అయిందో ఆర్ఆర్ఆర్ రచ్చబండ అంత పాపులర్ అయిందన్నారు. అయిదేళ్లు జగన్ పై అలుపెరగని పోరాటం చేశారని ప్రశంసించారు.. ఈ సందర్భంగా ఆయనకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలుపుతున్నానని అన్నారు. . తెలుగుబిడ్డగా పంచెకట్టులో వచ్చిన రఘురామ.. స్పీకర్ స్థానానికి నిండుతనం తీసుకొచ్చారని ప్రశంసించారు. కొత్త బాధ్యతలో రఘురామను చూస్తే సంతోషం కలుగుతోంది" అని అన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల

మిగతా 2లో



## రైతుల ముసుగులో దాడి చేయడం సరికాదు

- మంత్రి పొంగులేటి
- కలెక్టర్‌పైనా హత్యాయత్నానికి కుట్ర
- గులాబీ గూండాల కుట్ర


**హైదరాబాద్ :** రైతుల ముసుగులో అధికారులపై దాడి చేయడం సరికాదని రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రైతులను నష్టపెట్టాలన్నది ఈ ప్రభుత్వ ఉద్దేశం కాదని, వారి సమస్యలను వినడానికి, పరిష్కరించడానికి ఈ ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుందని చెప్పారు. లగచర్ల సంఘటను ప్రభుత్వం సీరియస్ గా తీసుకుందన్నారు. ఈ రోజు అధికారులపై దాడి జరిగినట్లు గానే ..రేపు రాజకీయ నాయకులపైనా, ప్రజలపైనా జరిగితే ప్రభుత్వం చూస్తూ ఊరుకుంటుందా? అని ప్రశ్నించారు. ఎవరిపైనా దాడి జరిగినా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని

మిగతా 2లో

## మీ భజనకు మేం చిడతలు వాయించాలా

### - రేవంత్‌ను ప్రశ్నించిన హరీశ్ రావు

- మీరు అన్యాయం చేస్తుంటే వంత పాడాలా
- భూములు ఇవ్వబోమని రైతులు అంటుంటే...
- మొండిగా వ్యవరిస్తున్నది మీరే
- ఏక్కడ ఆందోళన జరుగుతున్నా మా పార్టీ కుట్రేనా
- లగచర్ల దాడితో మా నేతకు, పార్టీకి ఏం సంబంధం
- రేవంత్ పాలన అంతానికి లఇక కౌంట్ డౌన్ ప్రారంభం
- చర్లపల్లి జైలు వద్ద మీడియాతో హరీశ్ రావు



**హైదరాబాద్:** రాష్ట్రంలో ఏం జరిగినా బీఆర్ఎస్ కుట్ర ఉందని ప్రచారం చేస్తున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట శాసన సభ్యులు తన్నీరు హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. వికారాబాద్ జిల్లా లగచర్లలో కలెక్టర్, అధికారులపై దాడి కుట్ర కేసులో అరెస్టై నిన్న చర్లపల్లి జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న కొడంగల్ బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని చర్లపల్లి జైలులో నేడు ములాఖత్ సమయంలో హరీశ్ బృందం భేటి అయ్యింది.. పార్టీ అన్ని విధాల అండగా ఉంటామని, ధైర్యంగా ఉండాలని

మిగతా 2లో

## సీఎం రేవంత్ రెడ్డిది లుడిమిడి జ్ఞానం

### - కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



## తెలుగు జాతిపై అనుచిత వ్యాఖ్యల కేసు.. నటి కస్తూరి బెయిల్ పిటిషన్‌ను కొట్టేసిన మద్రాస్ హైకోర్టు

- కస్తూరి బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసిన ఏకసభ్య ధర్మాసనం
- ఈ నెల 3న చెన్నైలోని ఓ కార్యక్రమంలో తెలుగుజాతిపై నోరు పారేసుకున్న కస్తూరి
- నటిపై ఫిర్యాదు చేసిన తెలుగు సంఘాలు
- అప్పటి నుంచి పరారీలో నటి



తెలుగు జాతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో నటి కస్తూరికి బెయిలు ఇచ్చేందుకు మద్రాస్ హైకోర్టు తిరస్కరించింది. నటి దాఖలు చేసిన ముందస్తు బెయిలు పిటిషన్‌ను గురువారం జస్టిస్ ఆనంద్ వెంకటేశ్ నేతృత్వంలోని ఏకసభ్య ధర్మాసనం కొట్టివేసింది. ఈ నెల 3న చెన్నైలో జరిగిన ఓ కార్యక్రమంలో కస్తూరి మాట్లాడుతూ..

మిగతా 2లో




## లగచర్లలో రైతులపై పోలీసులు థర్డ్ డిగ్రీ

**లగచర్ల :** లగచర్లలో జరిగిన సంఘటనకు రాజకీయ రంగు పులిమి పేదల భూములు గుంజుకునే కుట్రను రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తోందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. తమ భూములు కోల్పోతామని ఆవేదనతో రైతులు నిరసన తెలిపితే వాళ్లపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి అమానుషంగా వ్యవహరించారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు అరెస్ట్ చేసిన రైతుల కుటుంబాలకు చెందిన గిరిజన మహిళలు గురువారం తెలంగాణ భవన్‌లో కెటిఆర్‌ను కలిసి తమ గోడు చెప్పుకున్నారు. తమ ఇంట్లో మగవారిపై ఎంత కర్కషంగా వ్యవహరించారో చెబుతూ కంటతడి పెట్టారు.దాడితో సంబంధం లేకపోయినా కూడా తన భర్తను విపరీతంగా కొట్టి తీసుకెళ్లారని జ్యోతి అనే గర్భిణీ మహిళ పోలీసుల దాడిని కెటిఆర్‌కు వివరిస్తూ కంటతడి పెట్టుకున్నారు. తమ భూములు తీసుకుంటామని దాదాపు పది నెలలుగా ఇబ్బంది పెడుతున్నారని%ౌ%తమకు ఆ భూములే ఆధారమని తెలిపారు. తమవారిని తీవ్రంగా కొట్టటంతో వాళ్లు నడవలేని పరిస్థితిలో ఉన్నారంటూ అవేదన వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో భూములు తీసుకుంటామని తమను బెదిరిస్తున్నారని, తమకు ఉన్న ఆధారం పోతే ఎలా బతకాలని వారు ఆందోళన వ్యక్తం చేశారు.రిజన రైతుల కుటుంబాలకు అండగా ఉంటాం : బిఆర్ఎస్ వాళ్లే ఈ దాడికి కుట్ర చేశారని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క సహా కాంగ్రెస్ నేతలు చేస్తున్న

మిగతా 2లో

# మీ భవిష్యత్తునే రాష్ట్ర భవిష్యత్తుగా చూస్తాం

విద్య వ్యవస్థకు పునాదులు వేసిన నెహ్రూ బాటలోనే ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించడానికి రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటుకు ఐదు వేల కోట్ల రూపాయలు వెచ్చించిందని వెల్లడించారు.అదే విధంగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలను ఏర్పాటు చేసి పాఠశాలల మరమ్మత్తులకు 100 కోట్లకు పైగా కేటాయించి విద్యార్థులకు సకల సౌకర్యాలు వసతులు కల్పించిందన్నారు. గత 10 ఏళ్ల పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులకు పోషకాహారం అందించడానికి మెస్ ఛార్జీలు, కాస్మెటిక్ చార్జీలు పెంచలేదన్నారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రి మండలి సభ్యులందరం ఆలోచన చేసి విద్యార్థులకు 40% మెస్ చార్జీలు పెంచామన్నారు. గత పది సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పాఠశాలల ప్రారంభం రోజున విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫార్మ్ అందించలేదన్నారు.ప్రజా ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం పాఠశాల ప్రారంభమైన రోజునే రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలను అందించిందని వివరించారు.దేశానికి స్వాతంత్రం సిద్ధించిన తర్వాత గుండు సూది సైతం ఉత్పత్తి చేయలేని ఈ దేశంలో పంచవర్ష ప్రణాళికలు ఏర్పాటు చేసి భారతదేశం యొక్క పారిశ్రామికీకరణ, శాస్త్రీయ అభివృద్ధి, విద్యా విస్తరణకు నెహ్రూ పునాదులు వేసినందునే అంతరిక్షంలోకి రాకెట్లను పంపే అభివృద్ధికి దేశం పురోగతి చెందిందని వెల్లడించారు.ఆధునిక దేవాలయాలు పిలుచుకునే బహుళార్థక సార్థక ప్రాజెక్టులు ఆయన ఆలోచనలే అని చెప్పారు. కృష్ణానదిపై నాగార్జునసాగర్, గోదావరి నదిపై ఎస్సారెస్పీ ప్రాజెక్టులు నిర్మించి ఈ రాష్ట్రం మీదుగా రెండు జీవ నదులు పారించేందుకు చాచా నెహ్రూ వేసిన పునాదుల ఫలితంగానే తెలంగాణలో లక్షల ఎకరాలకు, వేల గ్రామాలకు సాగు తాగు నీరు అందుతున్నదన్నారు. శాస్త్రీయ విద్య, ఉపాధి కల్పనకు ఐఐటీలు, ఎయిమ్స్ వంటి సంస్థల స్థాపనకు నెహ్రూ వేసిన పునాదులే అని చెప్పారు. భిన్నత్వంలో ఏకత్వంతో ఈ దేశాన్ని నడిపి అటు అమెరికా కూటమి ఇటు రష్యా కూటమికి దూరంగా అలీన విధానంతో సమదూరం పాటించి స్వతంత్రంగా వ్యవహరించి ప్రపంచ దృష్టిని మన తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ ఆకర్షించారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం, లౌకికవాదాన్ని ప్రగాఢంగా విశ్వసించిన నెహ్రూ జీవితం ఆయన అనుసరించిన అలీన విధానం అమలు చేసిన పంచవర్ష ప్రణాళికలు సైంటిఫిక్ టెంపర్మెంటు ఈ దేశానికి ఇప్పటికీ ఎప్పటికీ దశా దిశా నిర్దేశంగా ఉంటాయన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ గురించి మాట్లాడాలంటే చాలా మాట్లాడొచ్చు. ప్రభుత్వ వైఫల్యం ఏంటో కేటీఆర్ చెప్పాలని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమా? ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పెట్టడం ప్రభుత్వ వైఫల్యమా? రైతు రుణమాఫీ చేయడం ప్రభుత్వ వైఫల్యమా? ప్రజలకు మంచి చేయడం ప్రభుత్వ వైఫల్యమా? అంటూ కేటీఆర్ ను ప్రశ్నించారు. మీరు అధికారం కోల్పోయినప్పుడల్లా అమాయక ప్రజలను రెచ్చగొడుతున్నారు. ఫార్మా క్లస్టర్స్ విస్తరించే పనిని వ్యతిరేకించడం బుద్ధి తక్కువ పని అంటూ బీఆర్ఎస్ నేతల తీరుపై భట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు.

తాము కక్ష రాజకీయాలకు వ్యతిరేకమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. గురువారం గాంధీభవన్‌లో నెహ్రూ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఆయన మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రతిపక్షంలో పాత్ర పోషించిందా? అని ప్రశ్నించారు. కేటీఆర్ గురించి మాట్లాడాలంటే చాలా ఉన్నాయన్నారు. ప్రభుత్వం కూల్చడంపైనే బీఆర్ఎస్ దృష్టి సారించిందని అన్నారు.

ప్రభుత్వ వైఫల్యం ఏంటో కేటీఆర్ చెప్పాలని డిప్యూటీ సీఎం ప్రశ్నించారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడమే ప్రభుత్వ వైఫల్యమా? అని నిలదీశారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పెట్టడం కూడా ప్రభుత్వ వైఫల్యమా? రైతు రుణమాఫీ చేయడం ప్రభుత్వ వైఫల్యమా? ప్రజలకు మంచి చేయడం ప్రభుత్వ వైఫల్యమా? అని ప్రశ్నించారు. ప్రజలకు మంచి చేయడం ప్రభుత్వ వైఫల్యమా? అని అన్నారు. మీరు అధికారం కోల్పోయినప్పుడల్లా అమాయక ప్రజలను రెచ్చగొడుతున్నారని ఫైర్ అయ్యారు. ఫార్మా క్లస్టర్స్ విస్తరించే పనిని వ్యతిరేకించడం బుద్ధి తక్కువ పని అని విమర్శించారు. కుల గణన విప్లవాత్మక నిర్ణయమని, దేశానికి తెలంగాణ రోల్ మోడల్ కాబోతుందని భట్టి ధీమా వ్యక్తం చేశారు. సీమాలు పెరగడానికి కులగణన చేస్తున్నామని స్పష్టం చేశారు. కుల గణన చేశామని మాట ఇచ్చామని, ఇచ్చిన మాటను చేసి చూపిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధికి కుల గణన ఎంతగానో ఉపయోగపడుతుందని వెల్లడించారు. అన్ని అంశాలను దృష్టిలో పెట్టుకొనే ప్రశ్నలు తయారు చేశామన్నారు.

# మీ భజనకు మేం చిడతలు వాయించాలా

పట్నంకు భరోసా ఇచ్చారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, మీరు చేసే అక్రమాలకు చిడతలు వాయించాల్నా అంటూ సీఎం రేవంత్‌రెడ్డిపై మండిపడ్డారు. రేవంత్ పగ ప్రతీకారంతో పట్నంను కుట్రపూరితంగా నరేందర్‌రెడ్డిని అరెస్ట్ చేయించారని ఆరోపించారు. కొడంగల్ నుంచే ప్రజాపాలన మీద తిరుగుబాటు మొదలైందని.. ఈ అరెస్ట్ ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. మీకు ఓటేస్తే మేలు జరుగుతుందనుకుంటే పాపానికి.. లగచర్ల గ్రామం భూములను గుంజుకోవడమే మీరు చేసే మేలా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు అబద్ధాలు మాట్లాడుతున్నారన్నారు. ఎక్కడ ఏం జరిగినా బీఆర్ఎస్‌పై పెడుతున్నారన్నారు. నిరుద్యోగులు, రైతులు, పోలీసులు స్వచ్ఛందంగా ధర్నా చేస్తే అది బీఆర్ఎస్ చేయించిందని రేవంత్ అంటున్నారని.. రేవంత్ సొంత నియోజకవర్గంలో తమ భూముల కోసం గిరిజనులు పోరాటం చేస్తే అది కూడా బీఆర్ఎస్ చేసిందనే అంటున్నారన్నారు. ప్రజలకు అన్యాయం జరిగితే పోరాడడం ప్రతిపక్షాలుగా మా బాధ్యత అన్నారు. మమ్మల్ని అక్రమంగా కేసులు పెట్టాలనుకుంటున్నావేమో .. మాపై కోపం ఉంటే మమ్మల్ని అరెస్ట్ చేయండి.. కానీ అమాయక గిరిజన రైతులపై కేసులెలా పెడతారని సీఎంని ప్రశ్నించారు. వెంటనే గిరిజన రైతులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారా ..? ప్రజాస్వామ్యమెక్కడుంది అంటూ నిలదీశారు. మల్లన్నసాగర్‌లో రేవంత్ రెండురోజులు నిరసన చేస్తే మేం అడ్డుకున్నమా.. ? అని ప్రశ్నించారు. అర్ధరాత్రి మహిళల చాతిమీద కాళ్లు పెట్టి అరెస్టులు చేయడం సరికాదన్నారు. ఈ ప్రజల తిరుగుబాటు ఆగదని.. రేవంత్‌ని గద్దె దించే దాకా నిద్రపోమన్నారు. తమ ప్రభుత్వంలో 14వేల ఎకరాలు ఫార్మాసిటీ కోసం సేకరించామని.. అక్కడెందుకు ఫార్మాసిటీ కట్టరని ప్రశ్నించారు. ఇందిరమ్మ ముసుగులో దళితుల, గిరిజనుల భూములు గుంజుకుంటున్నారని.. ఇందిరమ్మ ఎమర్జెన్సీ పాలన ఇప్పుడు కనిపిస్తోందన్నారు. రైతుల భూములు గుంజుకోవడమే ఇందిరమ్మ పాలన అని నిలదీశారు. రేవంత్ పాలన అదానీ, తమ్ముళ్లు, అల్లుళ్ల కోసమేనని తేల్చి చెప్పారు.. రైతుల భూములను కాపాడేందుకు బీఆర్ఎస్ పార్టీ దళిత, గిరిజనుల పక్షాన నిలబడుతుందని స్పష్టం చేశారు. ఇక నరేందర్ రెడ్డికి ఈ కేసుతో ఏ సంబంధం లేదన్నారు. రిమాండ్ రిపోర్ట్‌లో ఏముందో తెలియదని.. మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచడానికి ఒక్క నిముషం ముందు ఒత్తిడి చేసి నరేందర్‌రెడ్డితో సంతకం చేయించారని ఆరోపించారు. రేవంత్ రెడ్డికి బడాబాబులపై ప్రేమ ఉందన్నారు.

నరేందర్‌రెడ్డి ధైర్యంగా ఉన్నారని.. ఆయనకు బీఆర్ఎస్ అండగా నిలుస్తుందన్నారు. ధర్మమే గెలుస్తుందని.. న్యాయస్థానంలో తమకు న్యాయం జరుగుతుందన్నారు. ఆయన నిర్దోషిగా బయటకు వస్తారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ప్రజా వ్యతిరేకత కొడంగల్ నుండే ప్రారంభమయ్యిందన్నారు.

ఉద్యమాలు, కేసులు బీఆర్ఎస్ పార్టీకి కొత్త కాదన్నారు. అన్యాయంగా పేద ప్రజల భూములు లాక్కోవాలని చూస్తున్నారని విమర్శించారు. అక్రమంగా నరేందర్ రెడ్డిని అరెస్టు చేసినా, అక్రమ కేసులు పెట్టినా ప్రజల తిరుగుబాటు కొడంగల్ నుండే ప్రారంభమయ్యింది అన్నారు. కాగా హరీశ్ రావు వెంటనే ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి , ఇతర నేతలు ఉన్నారు.

# లగచర్లలో రైతులపై పోలీసులు థర్డ్ డిగ్రీ

ఆరోపణలపై ఈ సందర్భంగా కెటిఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ గిరిజన మహిళలను చూస్తుంటే ఎవరో చెబితే దాడి చేసే వారిలా కనిపిస్తున్నారా..? అని ప్రశ్నించారు. ఫార్మా విలేజ్ వస్తే ఏం ప్రయోజనమో కూడా వారికి చెప్పే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేయలేదని అన్నారు. జానెడు భూమి కోసం పోరాటం చేస్తున్న రైతులపై ఇంత పాశవికంగా దాడి చేయటమేమిటని ప్రశ్నించారు. గిరిజన రైతుల కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారి కుటుంబ సభ్యులను విడిపించే వరకు పూర్తిగా బిఆర్ఎస్ పార్టీ తోడుగా ఉంటుందని హామీ ఇచ్చారు. గర్భిణీ మహిళ జ్యోతికి వైద్య సాయం అందిస్తామని తెలిపారు.లగచర్లలో రైతులపై పోలీసులు అమానుష దాడిని జాతీయ మానవహక్కుల కమిషన్, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ సుమాటోగా స్వీకరించి విచారణ జరపాలని కెటిఆర్ విజ్ఞప్తి చేశారు. ఈ ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గాలను ఎదుర్కొనేందుకు ప్రజాసంఘాలు, గిరిజన, దళిత సంఘాలు, మహిళా సంఘాలు ముందుకు రావాలని కోరారు. అన్ని పార్టీలు కలిసి ప్రభుత్వంపై పోరాటం చేయాల్సిన అవసరముందని చెప్పారు. లగచర్ల ఘటనను స్థానిక ఎంపీగా ఉన్న డీకే అరుణ కూడా కేంద్రం దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని కెటిఆర్ కోరారు.లగచర్ల గ్రామస్థులకు న్యాయం జరిగే వరకు తాను ఊరుకోనని.. బాధితులను ఢిల్లీ తీసుకుపోయి జాతీయ మానవ హక్కుల కమిషన్, ఎస్సీ, ఎస్టీ కమిషన్ వద్దకు తీసుకెళ్లి అర్థిస్తామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తేల్చి చెప్పారు. తెలంగాణ భవన్ నేడు మరోసారి జనతా గ్యారేజ్ గా మారింది.

లగచర్ల బాధిత మహిళలు తరలివచ్చి కేటీఆర్ సమావేశమై వారి బాధలను చెప్పుకున్నారు..నిన్న రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి వచ్చి సంతకాలు చేసి మా భూములను ఫార్మా కంపెనీకి ఇవ్వాలని చెప్పారు. మా ఆయనను పోలీసులు కొట్టారు.. నేను గర్భవతిని అంటూ కేటీఆర్‌తో ఓ బాధితురాలు తన గోడును కన్నీళ్లతో వెళ్లబోసుకుంది.. మా భూమి, ఇండ్లు పోతదని మేము కొట్లాడుతున్నాము కాని మా ఇంట్లోకి రాత్రి పూట దూరి మమ్మల్ని ఇలా కొడతారని మేము అనుకోలేదు మేము భయానికి అడివిలో పడుకుంటున్నాము అంటూ మరో మహిళ గోల్లు మంది.మా పెద్ద కొడుకుకి ఊరికి శిక్ష వేస్తామని చెప్తున్నారు అంటూ కేటీఆర్ వద్ద కంటతడి పెట్టుకుంది ఈ గ్రామస్తురాలు..మా భూములు ప్రాణాలు పోయినా ఇచ్చేది లేదని, ఈ నేల తమకు తరతరాలుగా తమ కుటుంబాలకు తిండిపెడుతున్నదని బతుకు ఇస్తున్నదని తేల్చి చెప్పారు.ఈ సందర్భంగా బాధితులకు తామ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కేసీఆర్ తరపున మాట ఇస్తున్నాం. మీ మనువండ్లు, పిల్లలు, భర్తలు ఇంటికి తిరిగి వచ్చే దాకా మేం చూసుకుంటాం. అండగా నిలబడుతాం. ఆందోళన చెందకండి.. కోర్టుకు పోయి కొట్లాడుతాం.

అర్థం పర్థం లేకుండా భూమి గుంజుకుంటాం అంటే ఊరుకోమని మహిళలు చెబుతున్నారు. జానెడు భూమి కోసం తలలు పగులగొట్టుకుంటాం.. కొట్లాడుతాం. మా ప్రాణం పోయినా భూమి ఇవ్వం అని మహిళలు చెబుతున్నారని కేటీఆర్ తెలిపారు. లగచర్ల తండాల మహిళలు మాటలు విన్నాను. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, అడ్డగోలుగా మాట్లాడుతున్న మంత్రులను ఒక్కటే అడుగుతున్నా. మేం రెచ్చగొడితే, మేం పైసలు ఇస్తే కొట్లాడమంటే కొట్లాడేవారిలాగా వీళ్లు కనబడుతున్నారా..? బాధిత మహిళలు ఇంత స్పష్టంగా, డైరెక్ట్‌గా చెబుతున్నారు. భూములు తీసుకుంటామని నోటీసులు ఇవ్వలేదు. చెప్పలేదు. ఫార్మా కంపెనీ వల్ల లాభం ఏంటో చెప్పలేదు. 9 నెలల నుంచి ఆందోళన చేస్తుంటే ఏ ఒక్కరు కూడా పట్టించుకోలేదు. ఎన్నికల తర్వాత మరుసటి నెల నుంచి పంచాయితీ జరుగుతుందని బాధిత మహిళలు తెలుపుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు.ఇంత మంది ఆవేదనను రాజకీయ కుట్రగా చిత్రీకరించి, భూములు గుంజుకునే కుట్ర చేస్తోంది ప్రభుత్వం. కచ్చితంగా న్యాయ పోరాటం చేసి అడ్డుకుంటాం. పూర్తి స్థాయిలో అండగా ఉంటాం. న్యాయం చేసే ప్రయత్నం చేస్తాం. లగచర్లలో అరెస్టు అయిన వారికి చిత్రహింసలు పెడుతున్నారు. నడవలేని, మాట్లాడలేని పరిస్థితిలో ఉన్నారు. జాతీయ, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌ను కోరుతున్నాను.ఈ ఘటనను సుమోటోగా తీసుకుని వెంటనే విచారణ చేయండి. జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేయాలని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణను కోరుతున్నాను. పౌర, గిరిజన, మహిళ సంఘాలు కూడా ఈ దురాగతాలపై, కిరాతక చర్యలపై స్పందించాలి. రాజకీయ రంగు పులిమి ఇంత మంది గొంతు కోసే ప్రయత్నం చేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం. భూములు లాక్కొనే ప్రయత్నం చేస్తున్నది. దుర్మార్గపు ప్రభుత్వాన్ని ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఉందని కేటీఆర్ స్పష్టం చేశారు.అన్ని వర్గాల ప్రజలను అన్యాయం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి సంగతి తేలుస్తామన్నారు. తాను ఏం తప్పు చేయలేదని.. అందుకే నేను ఎవరికీ భయపడనని తేల్చిచెప్పారు. నేను డ్రగ్స్ తీసుకోలేదు, ఫోన్లు ట్యాపింగ్ చేయలేదు, అవినీతి అంతకన్నా చేయలేదు. మోడీనే మోడీయా బోడీయా ఏం పీక్కుంటారో పీక్కో అన్నాను. చిట్టి నాయుడికి కూడా అదే చెబుతున్నా ఏం పీక్కుంటావో పీక్కో. మళ్లీ సవాల్ చేస్తున్న.. ఈ రేస్ అయిన ఇంకేదైనా కేసులోనైనా అరెస్ట్ చేస్తే చేసుకోండన్నారు. అక్రమ కేసులను ఎదుర్కొనే ధైర్యం నాకు ఉందని.. ఇలాంటి వాళ్ళను చాలా మందిని చూశామన్నారు.అరెస్ట్ అయి జైలు నుంచి విడుదలయ్యాకా రెట్టించిన ఉత్సాహంతో మీ అక్రమాలపై పోరాడాతానని తెల్చి చెప్పారు.. రేవంత్ రెడ్డి సీఎం పోస్ట్‌లో ఇంకా ఎన్ని రోజులు ఉంటావో తెలియదు.. ముందు నీ సీఎం కుర్చీ కాపాడుకో అని ఎద్దేవా చేశారు. ఉత్తమ్, భట్టి నీ కుర్చీలో కూర్చుంటారని.. బాంబులు పేల్చేది నీ మీదనే.. మీ పార్టీ లోనేనని కీలక వ్యాఖ్యలు చేశారు.

మూసీ కోసం రేవంత్ రెడ్డి కొత్తగా చేసేదేమి లేదని.. కేవలం డబ్బు దండుకోవడం కోసమే మూసీ టాపిక్ ఎత్తుకున్నారని ఆరోపించారు. డీపీఆర్ లేకుండానే రూ. లక్ష 50 వేల కోట్ల అయితవని ఎలా చెప్పారని నిలదీశారు. మూసీ పేరుతో ఢిల్లీకి డబ్బులు పంపేందుకు ప్లాన్ చేశారని విమర్శలు గుప్పించారు. లగచర్ల దాడి కేసులో అరెస్ట్ అయిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేంద్ రెడ్డి రిమాండ్ రిపోర్ట్ ఒక బోగస్ అని కోర్టు చెప్పిందని కేటీఆర్ అన్నారు. పోలీసులు కిరాతంగా వ్యవహరిస్తున్నరని.. సీఎం రేవంత్ రెడ్డి ప్రవేట్ సైన్యం లాగ పరిస్థితి తయారైందని మండిపడ్డారు. రైతులు, బీఆర్ఎస్ కార్యకర్తలను ఉగ్రవాదులను అరెస్ట్ చేసినట్లు చేస్తున్నరని పోలీసుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్లీ అధికారంలోకి వస్తామని, ఇప్పుడు ఏపిలో కష్టాలు పడుతున్న అధికారులలాగానే మరిన్ని కష్టాలు పడాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# వరుస ప్రకృతి విపత్తులతో మహా నగరం విలవిల..

ఏడాది క్రితం వరకు ప్రకృతి చెన్నై మహా నగరాన్ని ఒకలా ఇబ్బంది పెడితే.. ఏడాది నుంచి మరోలా నానా కష్టాలకు గురి చేస్తుందా అన్నట్టుంది తాజా పరిస్థితి. గత ఏడాది నుంచి తరచూ తమిళనాడులో భారీ వర్షాలు వరదలు ముంచేత్తుతూనే ఉన్నాయి. అందులో చెన్నై నగరంలో పరిస్థితి మరి దారుణంగా ఉంది.చెన్నపట్నం.. ఆ తర్వాత మద్రాస్.. ఇప్పుడు చెన్నై.. తమిళనాడు రాజధానిగా ఉన్న మహానగరం చెన్నైని ప్రకృతి ఎప్పుడూ పగ పడుతూనే ఉంటుంది.. ఏడాది మొత్తం ఇదే పరిస్థితి కనిపిస్తుంది.. వేసవి వచ్చిందంటే చాలు గుక్కెడు మంచినీటి కోసం ప్రజలు పడే ఇబ్బందులు అంతా ఇంతా కాదు.. ఆంధ్రప్రదేశ్ నుంచి కృష్ణా జలాలను తెలుగు గంగ ప్రాజెక్టు ద్వారా విడుదల చేస్తేనే కనీసం చెన్నై నగరంలో సగానికైనా తాగునీరు అందుతుంది. మరి ఎద్దడి ఎక్కువగా ఉంటే తెలుగు గంగా జలాలు కూడా సరిపోక ఇతర ప్రాంతాల నుంచి రైళ్లలో తాగునీటిని సరఫరా చేసిన రోజులు కూడా ఉన్నాయి. ఎంతటి గడ్డు పరిస్థితులను ఎదుర్కొన్న చెన్నై మహా నగరానికి ఇప్పుడు ఈ రూపంలో విపత్తు వచ్చి పడింది.. బంగాళాఖాతంలో నిత్యం తుఫాన్లకు కారణమైన తమిళనాడు రాష్ట్రానికి కోరుకున్న అండమాన్ పరిసరాల్లో అల్పపీడనాలు ఏర్పడుతూ ఉంటాయి. ఏడాదిలో అల్పపీడనాలు ఏర్పడిన అవి తుఫానులుగా మారిన ముందుగా నష్టాన్ని తాకేది తమిళనాడు తీరాన్ని.. ఏడాదిలో సగటున 20 వరకు అల్పపీడనాలు ఏర్పడితే వాటిలో తుఫాన్లుగా మారేది కొన్ని మాత్రమే.. అలా తుఫాన్లుగా మారిన సందర్భంలో సగానికి తమిళనాడు చేరంలోని అవి తీరని దాటుతూ ఉంటాయి అందులో చెన్నై మహా నగరానికి ఉత్తరం దక్షిణంగా తీరం దాటిన సందర్భాలు అనేకం ఉన్నాయి. తుఫాన్లు ఈ సమీపంలోని తీరం దాటిన వర్షాలు పెద్దగా కురిసే పరిస్థితి ఉండదు. గాలుల బీభత్సానికి ఆస్తి నష్టం చెట్లు కూలిపోవడం లాంటివి



మాత్రమే జరుగుతూ ఉంటాయి.అల్పపీడనాలు తుఫాన్లు వచ్చిన చెన్నై మహా నగరానికి సరిపడా తాగునీరు రిజర్వాయర్లలో ఉండే పరిస్థితి కూడా ఉండదు. కర్ణాటక నుంచి కావేరి ఏపీ నుంచి కృష్ణా జలాలు వస్తేనే మహానగరాన్ని గొంతు తడిపే పరిస్థితి ఉంటుంది. దశాబ్దపైనుంచి చెన్నై మహానగరంలో ఉండే యదార్ధ పరిస్థితి ఇదే..క్కడ పరిస్థితి భిన్నంగా ఉంది.. ఏడాది క్రితం వరకు ప్రకృతి చెన్నై మహా నగరాన్ని ఒకలా ఇబ్బంది పెడితే.. ఏడాది నుంచి మరోలా నానా కష్టాలకు గురి చేస్తుందా అన్నట్టుంది తాజా పరిస్థితి. గత ఏడాది నుంచి తరచూ తమిళనాడులో భారీ వర్షాలు వరదలు ముంచేత్తుతూనే ఉన్నాయి. అందులో చెన్నై నగరంలో పరిస్థితి మరి దారుణంగా ఉంది. రుతుపవనాల ప్రభావంతో కొన్ని సందర్భాల్లో అల్పపీడనాలు ఏర్పడిన సందర్భాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు.. వరదలు చెన్నై నగరాన్ని ముంచేస్తున్నాయి.. గడిచిన ఏడాదిలో సగటున ఏడు నెలల వరకు వర్షాలు కురుస్తూ ఉండడం గమనార్హం%ొ% అత్యల్పంగా నాలుగు సెంటీమీటర్ల నుంచి అత్యధికంగా 40 సెంటీమీటర్ల వరకు గడిచిన ఏడాదిలో చెన్నై మహానగరంలో వర్షపాతం నమోదయింది.చెన్నై మహా నగరానికి తాగునీరు అందించే పూండి రిజర్వాయర్, పులాల్ రిజర్వాయర్.. చమ్మరపాకం రిజర్వాయర్ ఇలా మరికొన్ని రిజర్వాయర్లలో ఇప్పుడు నిండుకుండలా దర్శనమిస్తున్నాయి. ఈ క్రమంలో తమిళనాడుకు ఇవ్వాల్సిన కృష్ణా జలాల వాటా ఇచ్చేందుకు సుముఖంగా ఉన్నా.. ఆ నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం కూడా లేకుండా పోయింది.. ప్రస్తుతం చెన్నై మహానగరంలో అన్ని రిజర్వాయర్లు నిండుగా ఉన్నాయి..తాగునీటికి ఇబ్బంది లేకుండా రిజర్వాయర్లు నిండుగా ఉంటే మంచిదే.. కానీ చీటికిమాటికి అవసరం లేకుండా కురుస్తున్న అకాల వర్షాలు వరదలతో చెన్నై నగరంలో రోడ్లన్నీ నదుల మారిపోయిన పరిస్థితి.. ఏడాదిలో 100 కంటే ఎక్కువ రోజుల్లో కనిపిస్తూనే ఉంది. వర్షాలు మానవ జీవనానికి అవసరమే అయినా.. చెన్నై నగరంలో మాత్రం ఇది అవసరానికి మించి ఇబ్బందులకు గురి చేసేలా ఉన్నాయి..వర్షం పడితే చాలు రోడ్లన్నీ నదులు, చెరువుల మాదిరిగా మారిపోయి జనజీవనం అస్తవ్యస్తంగా మారిపోతోంది.. ఇలా నిత్యం చెన్నై మహానగరంలో ఇదే పరిస్థితి కనబడుతోంది.. ఉంటే అతివృష్టి లేకుంటే అనావృష్టి అన్నట్టు తయారైంది చెన్న పట్నం పరిస్థితి.. తాగునీటి కోసం కటకట.. లేకుంటే వరదనీటితో ఇక్కట్లు.. ఇలా అన్న చందాన తయారైంది చెన్నై పరిస్థితి..వరుస ప్రకృతి విపత్తులతో మహా నగరం విలవిల.. ఎందుకిలా జరుగుతోంది..ఏడాది క్రితం వరకు ప్రకృతి చెన్నై మహా నగరాన్ని ఒకలా ఇబ్బంది పెడితే.. ఏడాది నుంచి మరోలా నానా కష్టాలకు గురి చేస్తుందా అన్నట్టుంది తాజా పరిస్థితి. గత ఏడాది నుంచి తరచూ తమిళనాడులో భారీ వర్షాలు వరదలు ముంచేత్తుతూనే ఉన్నాయి. అందులో చెన్నై నగరంలో పరిస్థితి మరి దారుణంగా ఉంది.

# రైతుల ముసుగులో దాడి చేయడం సరికాదు

స్పష్టం చేశారు. జిల్లా ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్‌గా ఉన్న కలెక్టర్‌పైనే హత్యాయత్నం చేయడానికి కుట్ర పన్నారని మంత్రి పొంగులేటి అన్నారు. అధికారుల మీద దాడి అనేది మన మీద మనం దాడి చేసుకున్నట్లే అని అన్నారు. కుట్ర పూరితంగా అధికారులను రైతులకు దూరం చేసే ప్రయత్నం కొంతమంది చేస్తున్నారని ఆరోపించారు.

రైతుల ముసుగులో కొంతమంది గులాబీ గూండాలు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి పొంగులేటి అన్నారు. గులాబీ గూండాల కుట్రలను రైతాంగం అర్థం చేసుకోవాలని కోరారు. ప్రజలను కాపాడుకున్నట్లే, అధికారులను కాపాడుకోలేకపోతే పని చేయడానికి ఏ అధికారి ముందుకు వస్తారు? అని ప్రశ్నించారు. బీఆర్ ఎస్ ప్రభుత్వం అధికారం వెలగబెట్టిననాడు ఇదే పద్దతి చేశారా? అని నిలదీశారు. ఏం తప్పుచేశారని ఆనాడు ఖమ్మంలో మిర్చి రైతులకు సంకెళ్లు వేసి జైల్లో పెట్టారని పొంగులేటి ప్రశ్నించారు. మల్లన్నసాగర్ లో రైతులను దేశద్రోహులుగా చిత్రీకరించారని గుర్తు చేశారు. పిల్లా, పాపా, ముసలి అనే తేడా లేకుండా రాత్రికి రాత్రి వారిని అరెస్ట్ చేసి సంకెళ్లు వేసిన సంగతి మరిచారా? అని నిలదీశారు. ఎగిసి ఎగిసి పడుతున్న కేటీఆర్ నియోజకవర్గం సిరిసిల్లలో దళితులకు బేడీలు వేసిన సంగతి మరిచిపోయారా? అని అంటూ లగచర్లలో ఆ పరిస్థితి లేదు కదా? అని చెప్పారు.

## 'ఆర్ఆర్ఆర్' లా రఘురామ సంచలనాలు సృష్టించాలి: చంద్రబాబు

ప్రచారం హోరెత్తుతోంది. ఇప్పటికే రెండు కూటముల నడుమ ప్రచారం జోరుగా సాగుతోంది. ఇటు ప్రధాని మోదీ నుంచి అటు రాహుల్ గాంధీ వరకు అక్కడ తిష్టవేసి తమ కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తున్నారు. 288 స్థానాలున్నా అసెంబ్లీకి ఈ నెల 20వ తేదీన పోలింగ్ జరగనుంది. తాజాగా ఈ ఎన్నికల ప్రచార పర్వంలోకి సీఎం చంద్రబాబు దిగనున్నారు.ఈ మేరకు ఆయన పర్యటన ఖరారైంది.. 16వ తేదీన మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు.. ఇదే సమయంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా 16, 17వ తేదీల్లో మరాఠ గడ్డపై ఎలక్షన్ క్యాంపయిన్ చేపట్టనున్నారు. ఇక చంద్రబాబ రేపు సాయంత్రం ఢిల్లీకి వెళ్లనున్నారు. అక్కడ కూటమి నేతలతో సమావేశం కానున్నారు.. ఆ రోజు అక్కడే ఉండి మర్నాడు ముంబయి వెళ్లనున్నారు.. అక్కడ కూటమి నేతలు నిర్ణయించిన ప్రాంతాల్లో జరిగే ర్యాలీలు, ప్రచారంలో పాల్గొంటారు.ద

## సీఎం రేవంత్ రెడ్డిది మిడిమిడి జ్ఞానం

- గవర్నర్ తీరును ఆక్షేపించడం అజ్ఞానమే
- లీగల్ ఓపినియన్‌కు సమయం పడుతుంది
- మీ రెండు పార్టీలు ఒక్కటే.. నిందలు మాత్రం మాపైనా
- దాడి మీరు ప్రాతినిధ్యం వహించే చోటే జరిగింది..
- వెళ్లండి..అక్కడి ప్రజలతో మాట్లాడండి
- సిఎం రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ హితవు

**న్యూఢిల్లీ:** సీఎం రేవంత్ రెడ్డి మిడిమిడి జ్ఞానంతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.. కేసుల అనుమతి ఇచ్చే విషయంలో గవర్నర్ ఏ నిర్ణయం తీసుకోవాలన్నా లీగల్ ఒపీనియన్ తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ క్రమంలో కొంత జాప్యం జరిగితే తొందరపాటుగా వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. అంతమాత్రాన బీజేపీ, బీఆర్ఎస్ ఒకటే చెప్పడం అవివేకమని ఆగ్రహం వ్యక్తం చేశారు.కొత్త ఢిల్లీలో నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ, అవినీతి ఎక్కడ జరిగినా విచారణ జరపాలన్నది మా డిమాండ్ అన్నారు. కాళేశ్వరం మీద సీబీఐ విచారణకు డిమాండ్ చేశామమని, మరి మీరు విచారణ కోరారా? అని రేవంత్ ను ప్రశ్నించారు. తెలంగాణ అభివృద్ధికి వ్యతిరేకంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు వ్యవహరిస్తున్నాయని తెలిపారు. వైఫల్యాలను, అసమర్ధత నుంచి దృష్టి మళ్లించేందుకు రెండు పార్టీలు పోటీ పడుతున్నాయని తెలిపారు.

ఇక, కేటీఆర్, కేసీఆర్ ఇచ్చే సర్టిఫికెట్లు తమకు అవసరం లేదన్నారు. వారి హయాంలో ప్రధాని తెలంగాణకు వచ్చి ప్రాజెక్టులు ప్రారంభించడానికి వస్తే బయటకు రాని కేసీఆర్, కేటీఆర్ కు మాట్లాడే అర్హత లేదన్నారు. కలెక్టర్ మీద దాడిని ఖండిస్తున్నామని, అలాగే గ్రామస్తుల మీద అక్రమ కేసులు పెట్టడం కూడా సరికాదని అన్నారు.

సీఎం సొంత నియోజకవర్గంలో ఈ జరిగిన ఘటనపై వెంటనే రేవంత్ స్పందించి అక్కడి ప్రజలతో స్వయంగా మాట్లాడాలని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలపై కిషన్ రెడ్డి మాట్లాడుతూ, మహారాష్ట్ర, ఝూరండ్ లలో బీజేపీ అధికారంలోకి రాబోతుందన్నారు.

## తెలుగు జాతిపై అనుచిత వ్యాఖ్యల కేసు.. నటి కస్తూరి బెయిల్ పిటిషన్‌ను కొట్టేసిన మద్రాస్ హైకోర్టు

తమిళ రాజులకు సేవ చేసుకునేందుకు వచ్చిన వారే తెలుగువారని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. 300 ఏళ్ల క్రితం ఒక రాజు వద్ద అంతఃపుర మహిళలకు సేవ చేసేందుకు వచ్చిన తెలుగు వారు ఇప్పుడు తమది తమిళ జాతి అంటుంటే, మరి ఎప్పుడో ఇక్కడకు వచ్చిన బ్రాహ్మణులను తమిళులు కాదని చెప్పేందుకు మీరెవరంటూ ద్రవిడ సిద్ధాంత వాదులను పరోక్షంగా ప్రశ్నించారు. ఇతరుల ఆస్తులను లూటీ చేయవద్దని, ఇతరుల భార్యలపై మోజుపడొద్దని, ఒకరికంటే ఎక్కువ మంది భార్యలను చేసుకోవద్దని బ్రాహ్మణులు చెబుతుండటంతోనే తమిళనాడులో వారికి వ్యతిరేకంగా ప్రచారం జరుగుతోందని కస్తూరి ఆరోపించారు. తన వ్యాఖ్యలపై విమర్శలు వెల్లువెత్తడంతో కస్తూరి క్షమాపణలు తెలిపారు. కొంతమందిని ఉద్దేశించి మాత్రమే తానా వ్యాఖ్యలు చేశానని, తెలుగు ప్రజలను ఉద్దేశించి కాదని వివరణ ఇచ్చారు. ఆమె వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించిన తెలుగు సంఘాలు, ప్రముఖులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. చెన్నై ఎగ్మోర్‌లో ఉన్న తెలుగు సంస్థ ఫిర్యాదు మేరకు కస్తూరిపై నాలుగు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ కేసులో కస్తూరికి సమన్లు ఇచ్చేందుకు వెళ్లగా ఇంటికి తాళం వేసి ఉండడంతో ఆమెకు ఫోన్ చేశారు. ఫోన్ స్విచ్చాఫ్‌లో ఉండడంతో ఆమె పరారీలో ఉన్నట్టు గుర్తించారు. ఈ నేపథ్యంలో ఆమె తనను అరెస్ట్ చేయకుండా ముందస్తు బెయిలు కోసం కస్తూరి హైకోర్టును ఆశ్రయించారు.

## వేషంతో యోగి అయిపోతారా?.. ఆదిత్యానాథ్‌కు అఖిలేష్ చురకలు

అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో నిమిత్తం లేకుండా ఇక యోగి ఇంటికి లేదా మఠానికి వెళ్లాల్సిన తరుణం వచ్చిందని కూడా వ్యాఖ్యానించారు. మాట, దీనికి తగ్గట్లుగా ఆలోచనలు మంచివి కావల్సి ఉంటుంది. అంతేకాని కేవలం సన్యాసి దుస్తులు వేసుకుంటే సరిపోతుందా? అని చురకలకు దిగారు. యుపిలో ఓడిపోతామనే భయంతోనే బిజెపి ఇక్కడి ఉప ఎన్నికలను ఈ నెల 13 నుంచి 20కి మార్చి ందని తెలిపారు. తేదీలు మారినా, వేషాలు వేసినా బిజెపికి ఓటమి తప్పదని అఖిలేష్ తెలిపారు.

## లక్షలాది రూపాయల విలువైన కలప పట్టివేత

### జిల్లాలో కలప స్మగ్లర్లు రోజురోజుకు రెచ్చిపోతున్నారు



**ములుగు ప్రతినిధి ( మన వెలుగు) నవంబర్ 14 :** గత పది రోజుల క్రితం వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలోని వరాల గుట్ట నుండి టేకు చెట్లను అక్రమంగా కొట్టి తరలించిన వైనం మరువకముందే మరో సంఘటన చోటుచేసుకుంది. వెంకటాపూర్ మండలం బూరుగుపేట గ్రామము నుండి మూడు ఎడ్లబండ్లలో లక్షలాది రూపా యల విలువైన జిట్రేగి కర్రను బూర్గుపేట నుండి లక్ష్మీదేవి పేట, నల్లగుంట, వెంకటాపూర్, ఇంచర్ల, జంగాలపల్లి మీదుగా ములుగుకు తరలిస్తుండగా ములుగు ఎఫ్ఆర్ఓ శంకర్ ములుగు లోని డి ఎల్ ఆర్ గార్డెన్ సమీపంలో మాటువేసి పట్టుకొని రేంజ్ కార్యాలయానికి తరలించారు. ఎఫ్ ఆర్ ఓ మాట్లాడుతూ.. గత కొంతకాలంగా బూర్గుపేట నుండి కలప స్మగ్లర్లు కలప స్మగ్లింగ్ చేస్తున్నారనే సమాచా రంతో రెక్కి నిర్వహించగా మూడు ఎడ్లబండ్ల జిట్రేగి కలప ను గురువారం ఉదయం పట్టుకొని పలువురిని అదుపులో కి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిపారు.

## వాసర విద్యాలయ హైస్కూల్ లో బాలల దినోత్సవం




**కూకట్పల్లి ( మన వెలుగు ) నవంబర్ 14 :** జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా 124 డివిజన్ అల్విన్ కాలనీ పరిధిలోని పిల్లలందరికీ చిల్డ్రన్స్ డే శుభాకాంక్షలు తెలిపిన వాసరా విద్యాలయ హై స్కూల్ ప్రిన్సిపల్ అశోక్ కుమార్.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అశోక్ మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ బాలల దినోత్సవం జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అని చెప్పి, రేపు దేశం బాగుండాలన్న దేశ భవిష్యత్తు బాగుండాలన్న అది నేటి బాలల చేతుల్లోనే ఉంటుంది అన్న చాచా నెహ్రూ మాటలను ఆదర్శంగా తీసుకుంటూ బాల బాలికలందరూ మంచిగా చదువుకొని అత్యుత్తమ శిఖరాలను అధిరోహిం చాలని వాసరా విద్యాలయ హై స్కూల్ పేరు నిలబెట్టాలని ప్రిన్సిపల్ అశోక్ కుమార్ తెలియజేశారు.

## బాసర డిఎస్పీగా దువ్వాళ రాజేష్



నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 14 :హైదరాబాద్లోని సైబర్ క్రైమ్ లో బాధ్యతలు నిర్వహిస్తూ బాసర డివిజన్ కు డిఎస్పీగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి రాజేష్ మాట్లాడుతూ. బాసర డివిజన్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుం డా శాంతి భద్రతలు కాపాడుతానని డిఎస్పి తెలిపారు. సైబర్ క్రైమ్ లో చేసిన అనుభవాన్ని బట్టి ఎక్కడ అవాంఛనీయ సంఘటన జరిగిన క్షణాల్లో చేదిస్తారని మాకు తెలిసిన సమాచారం. ఇప్పటినుండి బాసరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోవని ప్రజలు భావిస్తున్నారు.

## ట్రిపుల్ ఐటి విద్యార్థి స్వాతిప్రియ ఆత్మహత్యపై విచారణ సజావుగా జరగాలి

### విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలి

### పలు సంఘటనలను ప్రభుత్వం సీరియస్ గా తీసుకోవాలి



**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 14 :**బాసర ట్రిపుల్ ఐటీలో స్వాతిప్రియ ఆత్మహత్య ఘటన రోజురోజుకు మలుపు తిరుగుతుందని ట్రిపుల్ ఐటీ అధికారులపై కేసులు నమోదు చేసిన దృష్ట్యా వాస్తవాల ను బహిర్గత పరచాలని జాతీయ మానవ హక్కుల కమిటీ స్టేట్ ఈసీ మెంబర్ సూర్యవంశి మాధవరావు పటేల్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వ్యక్తిగత కారణాలతోనే సూసైడ్ చేసుకుందని ఇప్పటివరకు చెప్పిన అధికారులు యూనివర్సిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ఇద్దరు డీన్లు, కేర్ టేకర్ పై పోలీసులు కేసులు నమోదు చేసిన విషయంలో పలు అనుమానాలకు తావిస్తున్నదని వాస్తవాలను బహిర్గతం చేయాలని ఆయన కోరారు. లోతైన విచారణ జరగాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వరుస ఘటనలతో గాడిదప్పుతున్న భావిభారత నిర్మాణ కర్మాగారమైన బాసర ట్రిపుల్ ఐటి విశ్వవిద్యాలయాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై, అధికారులపై ఉందని ఆయన అన్నారు. బాసర ట్రిపుల్ ఐటిలో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడడం సమాజాన్ని తీవ్రంగా కలచివేసే అంశమని అన్నారు. భారత భావి పౌరులు ఆత్మహత్యకు పాల్పడడం పై ప్రభుత్వం స్పందించాలన్నారు. ముఖ్యంగా విద్యార్థుల్లో ఆత్మ స్థైర్యాన్ని పెంపొందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థిని కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇటువంటి సంఘటనలు పునావృత్తం కాకుండా ప్రభుత్వం పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ విషయంలో జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో యూనివర్సిటీలో జరుగుతున్న పలు ఘటనలకు సమగ్ర విచారణకై ప్రభుత్వానికి రిపోర్టు చేయనున్నట్లు తెలిపారు.

## డ్యాన్స్ చేస్తూ గుండెపోటుతో యువకుడు మృతి



**జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 14 :**పెళ్లి బారాత్ లో డ్యాన్స్ చేస్తూ కుప్పకూలిన యువకుడు ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందిన సంఘటన జగిత్యాల జిల్లా భీమారం మండలంలోని మోత్కరావుపేట లో బుధవారం రాత్రి జరిగింది. వివరాల్లోకి వెళితే భీమారం మండలం కమ్మరిపేట గ్రామానికి చెందిన వన్నెల సంజయ్ (23) అనే యువకుడు బుధవారం అర్ధరాత్రి మోత్కరావు పేట గ్రామంలోని తన మేనమామ కొడుకు పెండ్లి కాగా పెళ్లి బారాత్ నిర్వహించారు. బారాత్ లో డాన్స్ చేస్తూ గుండె నొప్పితో కుప్ప కూలిపోగా కుటుంబ సభ్యులు వెంటనే హాస్పిటల్ కు తరలించగా పరీక్షించిన వైద్యులు సంజయ్ అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. సంజయ్ మృతితో కమ్మరిపేటలో విషాదఛాయలు అలుముకున్నా యి.

# పులి శివ కుమార్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు



కూకట్పల్లి (మన వెలుగు) నవంబర్ 14 :బాలానగర్ కాంగ్రెస్ నాయకుడు పులి శివ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో భరత్ దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం పురస్కరించుకొని 'బాలల దినోత్సవ వేడుకలు' ఘనంగా హరిజనబస్తీ లోగాలా అంగన్వాడీ కేంద్రంలో గురువారం నిర్వహించారు. ముందుగా శివ కుమార్ గౌడ్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి అంగన్వాడీ కేంద్రం పిల్లలతో కలిసి పూల మాల వేసి అయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పులి శివ కుమార్ గౌడ్ మాట్లాడుతూ భరత్ దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూకు పిల్లలంటే చాలా ఇష్టం కావునా ఆయన పుట్టినరోజు సందర్భంగా బాలల దినోత్సవంగా జరుపుకుంటారని పేర్కొన్నారు. పిల్లలే దేశ భవిష్యత్తు అని ఆయన నమ్మాడని ఈ సందర్భంగా గుర్తు చేశారు.సీఎం రేవంత్ రెడ్డి న్యాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గర్భిణీలకు,పిల్లలు పూర్తిగా వికసించటానికి అవసరమైన సంరక్షణ, పోషణ అంగన్వాడీ కేంద్రాలలో ద్వారా అందిస్తోందన్నారు. బాలల దినోత్సవం అనేది పిల్లల అమాయకత్వం, ఉత్సుకత, శక్తి, ఉత్సాహాన్ని జరుపుకునే రోజు, కావునా బాలల దినోత్సవం కేవలం ఒక వేడుక మాత్రమే కాకుండా,బాలల హక్కులు, వారి సంక్షేమం వారి భవిష్యత్తు భద్రతకై ఆలోచించడానికి మంచి సమయమని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరణ పిల్లలకు గిఫ్ట్ బాక్సులు, చాక్లేట్లు అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది ఎరుపుల లక్ష్మి, గీత, నివేదిత, మరియమ్మ, సదానంద్ గౌడ్, పులి శ్రీకాంత్ గౌడ్, రాము గౌడ్, దాండు రవి గౌడ్, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సునీల్ యాదవ్ ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ ఫెస్ట్-2024

**కూకట్పల్లి (మన వెలుగు) నవంబర్ 14 :** చిల్డ్రన్స్ డే వేడుకలు జవహర్ బాల్ మంచి ఆధ్వర్యంలో కూకట్పల్లి జె ఎన్ టి యు లో ఘనంగా జరిగాయి దేశ మొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి నవంబర్ 14వ తేది, బాలల దినోత్సవం చిల్డ్రన్స్ ఫెస్ట్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతి థిగా రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హాజరయ్యారు ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ 20వ శతాబ్దపు గొప్ప ఆలోచనపరుడు, నిర్వాహకుడు, రాజకీయవేత్త, రోల్ మోడల్ లో ఒకరైన భారతదేశ మొదటి ప్రధానమంత్రి నెహ్రూ ఒకరన్నారు. దేశంలో ఇటీవల ప్రాంతం మతం కులం పేరుతో నెహ్రూ గాంధీ లను మరుగును పరచాలని చూస్తున్నారని కానీ అలా ఎన్నటికీ జరగదన్నారు. కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ నెహ్రూ కు పిల్లల మీద ఉన్న ప్రేమతో ఆయన జన్మదిన చిల్డ్రన్స్ డే జరుపుకోవడం సంతోషించదగ్గ విషయం అన్నారు. దేశ స్వాతంత్ర సంగ్రామం లోనూ, మొదటి ప్రధానిగా దేశానికి ఆయన చేసిన సేవలు ఎన్నటికీ మరువలేని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో పాటు సమాజానికి ఉందన్నారు ఈ సందర్భంగా చిన్నారులు చేసిన కూచిపూడి నాట్యాలు సాంప్రదాయ నృత్యాలు అహుతలను విశేషంగా అలరించాయి రమేష్ విద్యార్థులను అభినందించారు బాల్ మంచ్ పిల్లలలో ఉన్న పూర్తి సామర్థ్యాన్ని తెలుసుకొని వారి ఆశయాలను చేరుకోవడానికి ప్రోత్సహిస్తుందన్నారు. అంతేకాకుండా పిల్లల మధ్య బంధాలను ప్రోత్సహించి ఆసక్తిగా మరియు సరదాగా నేర్చుకునేలా చేస్తుందన్నారు. ఈ ఫెస్ట్ కు జిల్లాలలో ఏర్పాటుచేసిన తిత్లి యూనిట్ల నుండి పిల్లలు పాల్గొన్నారు.




కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, గోపిశెట్టి రాఘవేందర్, కృష్ణ రాజ్ పుత్ ,సతీష్, నయీమ్ ,శివ చౌదరి, బచ్చు మల్లీ, వాసు ,రమణ ,అస్లాం, అశోక్, సుధాకర్ సంధ్య తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరూ చదువుకుని మంచి జీవితాన్ని పొందాలి

### గ్రంథాలయం చదువల నిలయం

### ప్రతి రోజూ పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలి

### పేదవారీగా పుట్టినందుకు సంతోషించాలి

### పిల్లల దినోత్సవానికి ప్రత్యేకత ఉంది

### జిల్లా కలెక్టర్ దివాకర



**ములుగు ప్రతినిధి ( మన వెలుగు) నవంబర్ 14 :**గ్రంథాలయం చదువల నిలయంఅని, ప్రతి రోజూ పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలనీ, జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా పిల్లల దినోత్సవం జరుపుకోవడానికి ప్రత్యేకత ఉందని, ప్రతి ఒక్కరు చదువుకొని మంచి జీవితాన్ని పొందాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని లైబ్రరీ కార్యాలయంలో 57వ జాతీయ గ్రంథాలయం దినోత్సవం సందర్భంగా వారం రోజులపాటు జరిగే వివిధ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. జిల్లా గ్రంథాలయ అధ్యక్షులు బానోతు రవిచంద్ర తో కలిసి జ్యోతి ప్రజలను చేసి వారోత్సవాలను ప్రారంభించారు. జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేదవారి కుటుంబంలో పుట్టినందుకు పిల్లలు సంతోషించి మంచి భవిష్యత్తును ఎంచుకోవాలనీ సూచించారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన సమయంలో దేశంలోని ప్రజలు కడుపేదరికంలో ఉంటూ తినడానికి తిండి దొరకక అనేక ఇబ్బందులు పడుతున్న సమయంలో జవహర్లాల్ నెహ్రూ పిల్లలు చదువుకోవడానికి పలు కార్యక్రమాలను ప్రారంభించడంతో ఈరోజు పిల్లల దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు 22 సంవత్సరాల లోపు ఉన్నత చదువులు చదివి మంచి జీవితాన్ని ఎంచుకోవాలని, చిన్నతనంలో ఎవరికి ఏమి తెలియదని పుస్తక పటన ద్వారానే అన్ని విషయాలు తెలుసుకోగలుగుతారని సూచించారు. మంచి అవకాశాలను వృధా చేసుకోకుండా మంచి మనిషిగా మెదులుతూ పదిమందికి సహాయపడే కార్యక్రమాలు నిర్వహించాలని, పిల్లలు తమ తల్లిదండ్రు లు కన్న కలలను నెరవేర్చాలని అన్నారు. తాను సైతం ఒక చిన్న పల్లెటూరు గ్రామంలో జన్మించాలని తమ తల్లిదం డ్రులు పూజ సామాగ్రి అమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న సమయంలో పాత పుస్తకాలను ముందు వేసుకుని పలు విషయాలు తెలుసుకొని నేడు ఈ స్థాయికి చేరుకున్నానని పిల్లలకు గుర్తు చేశారు. తమ తల్లిదండ్రులు సైతం పెద్దగా చదువుకోలేదని తాను చిన్నప్పటి నుండే ఇంగ్లీష్ మాట్లాడుకోవడం నేర్చుకున్నానని, మంచి చదువులు చదివితే ఏదైనా సాధించడం సాధ్యమవుతుందని అన్నారు. తాను చదువుకుంటున్న సమయంలో విద్యా బోధన చేయడానికి ఇలాంటి అవకాశాలు లభించకపోయే దని, నేడు ఉన్నత చదువులు చదువుకోవడానికి అనేక అవకాశాలు మెరుగుపడ్డాయని అన్నారు. జిల్లా కేంద్రంలో నూతన గ్రంథాలయ భవనం నూతన హంగులతో నిర్మించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. విద్యా ర్థినీ, విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమములో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి అలివేలు, ప్రజాప్రతినిధులు, గ్రంథాలయ సిబ్బంది, యువతి, యువకులు, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఉద్యోగుల ధర్నా




**ములుగు ప్రతినిధి ( మన వెలుగు) నవంబర్ 14 :**విధి నిర్వహణలో ఉన్న వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్ ని, అడిషనల్ కలెక్టర్ లింగయ్య నాయక్ ని మరియు కొడంగ ల్ డెవలప్మెంట్ అథారిటీ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డిని మరియు ఇతర ఉద్యోగుల మీద ఈ నెల 11న వికారాబా ద్ లో జరిగిన దాడిని ఖండిస్తూ తెలంగాణ రాష్ట్ర జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ మరియు సెక్రెటరీ జనరల్ ఏలూరు శ్రీనివాసరావు ఇచ్చిన పిలుపు మేరకు గురు వారం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో భోజన విరామ సమయం లో ఉద్యోగులంతా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు మాట్లాడుతూ కలెక్టర్ పైన జరిగిన దాడిని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల అందరి పైన జరిగిన దాడిగా అభివర్ణిస్తూ, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉద్యోగులకు భరోసానిస్తూ ప్రభుత్వం బాధ్యత తీసుకొని భద్రత కల్పించాల్సిందిగా వారు కోరారు. దాడిలో పాల్గొన్న దోషులను కఠినంగా శిక్షించాలని, ఉద్యోగుల జోలికి వస్తే సహించేది లేదని ముక్తకంఠంతో డిమాండ్ చేశారు.ధర్నా అనంతరం ఉద్యోగులంతా కలిసి జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగులంద రికీ భద్రత కల్పించాల్సిందిగా జిల్లా కలెక్టర్, దివాకర టిఎస్ కి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.ఈ ధర్నాలో జెఎసి బాగాసామ్య సంఘాల నాయకులైన పోలురాజు టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు, ఎమ్ సంపత్ రావు, టీజీవో ములుగు జిల్లా అధ్యక్షులు, వేం యాకుబ్ రెడ్డి పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు, రవికాంత్ సిపిఎస్ అసోసియేషన్ అధ్యక్షులు, మేడి చైతన్య టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి, కె.జీవన్ కుమార్ టి జి ఓ అసోసియేషన్ కార్యదర్శి, ఆర్ రామకృష్ణ టీజీవో అసోసియేట్ ప్రెసిడెంట్, బి అప్పలనాయుడు , పంచాయ తీ కార్యదర్శుల ఫోరం అధ్యక్షులు పిట్టల రవి, ఇరిగేషన్ ఫోరమ్ అధ్యక్షులు టీ ప్రదీప్, నాలుగవ తరగతి ఉద్యోగుల ఫోరం అధ్యక్షులు గుగులోతు రమేష్, మరియు టీఎన్జీవో ఉపాధ్యక్షులు ఏ కుమారస్వామి, గడ్డం రమాదేవి, కే యుగేందర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ రావు, రాంగోపాల్, మేఘన, జయసింత సౌమ్యారెడ్డి, శ్రీవాణి, ఇందిరా, కవిత, జయ, శైలజ, ఇందిరా ప్రియదర్శిని, రబ్బానీ భాష, ప్రశాంత్, నాగార్జున, శ్రీనివాస్ స్వామి, యశ్వంత్ కుమార్, రఘు ప్రసాద్ రాజు, రాజ్ మహమ్మద్, శంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

## ఘనంగా సహకార సంఘం దినోత్సవం



**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 14 :**దిలావార్పూర్ మండల కేంద్రంలో గురువారం సహకార సంఘం దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ భవనంలో పిఎసిఎస్ చైర్మన్ పీవీ రమణారెడ్డి సహకార జెండాను ఎగరవేశారు రైతులు పాలకవర్గం సభ్యుల సహకారంతో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బలోపేతానికి కృషి చేస్తున్నామన్నారు సహకార సంఘాల్లో రైతులకు దీర్ఘ కాలిక రుణాలతో పాటు స్వల్ప కాలిక రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవేర్నెస్ ప్రోగ్రాం



**మెట్ పల్లి ( మన వెలుగు ) నవంబర్ 14 :** ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్ గురువారం అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి ఎస్ఐ మాట్లాడు తూ.. యువత చెడు అలవాట్లకు పోకుండా గంజాయి లాంటి మత్తు పదార్థాలకు అలవాటు కాకుండా అదే విధంగా సోషల్ మీడియాకు సెల్ఫోన్ కు ఆకర్షితులు అవ్వకుండా ప్రస్తుత కాలంలో యువత అధికంగా సోషల్ మీడియాకు ఆకర్షితులయి కనుక చదువుపై నిర్లక్ష్యం వహించి జీవితాలు పాడు చేసుకుంటున్నారు వారు అనుకున్న లక్ష్యాన్ని చేరుకోలేక పోతున్నారని, యువత అలాంటి విడిచిపెట్టి బాగా చదువుకొని అవకాశం అందిపు చ్చుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ లెక్చరర్స్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మన వెలుగు
MANA VELUGU TELUGU DAILY
శుక్రవారం 15 నవంబర్ 2024

# టిజిపిఎస్ గ్రూప్-3 పరీక్షలు ప్రశాంతంగా పగడ్బందీగా నిర్వహించాలి



**జిల్లాలో 9 కేంద్రాల్లో పరీక్షకు హాజరవుతున్న అభ్యర్థులు 2173**

**అభ్యర్థులు ఉదయం 8:30 గంటలకే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి**

**అభ్యర్థులు ఒరిజినల్ ఐడీలతో పరీక్ష కేంద్రంకు రావాలి**

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**ములుగు ప్రతినిధి ( మన వెలుగు) నవంబర్ 14 :**టీజీపీఎస్సీ గ్రూప్ -3 పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులకు సూచించారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో టిజీపీఎస్సీ గ్రూప్-3 పరీక్షల నిర్వహణపై చీఫ్ సూపరింటెండెంట్స్, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, రూట్ ఆఫీసర్స్, డిపార్ట్మెంటల్ అధికారులతో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు తో కలసి ట్రైనింగ్ కమ్ కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విధులు కేటాయించిన సిబ్బంది ఉదయం 7 గంటలకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. జిల్లాలో 9 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని, 2173 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరువు తున్నట్లు తెలిపారు. 9 మంది పరిశీలకులు, చీఫ్ సూపరింటెండెంట్స్ 9, ఫ్లైయింగ్ స్క్వాడ్స్ 3 , డిపార్ట్మెంటల్ అధికారులు 10, ఇన్విజిలేటర్లు, ఫ్లోర్ ఇన్విజిలేటర్లు 120 లను నియమించినట్లు తెలిపారు. కాన్ఫిడెన్షియల్ మెటీరియల్ పోలీస్ ఎస్కార్ట్ భద్రతతో తరలించడానికి క్లోస్డ్ వాహనాలు ఏర్పాటుతో పాటు ఇద్దరినీ రూటు అధికారులను నియమించామని తెలిపారు. 8 మంది దివ్యాన్గ అభ్యర్థులు పరీక్ష కు హాజరవుతున్నారని వారికి ఇంటర్మీడియట్ విద్యార్హత కలిగిన వారిని స్క్రైబ్స్ గనియమించనున్నట్లు తెలిపారు. దివ్యాన్గులకు ప్రత్యేక గదిని కేటాయించాలని, వారికి అదనంగా 50 నిమిషాలు సమయం ఇవ్వాల్సి ఉందని అన్నారు.పరీక్ష పూర్తి అయ్యేవరకు అభ్యర్థులను బయటికి పంపొద్దని ఆదేశించారు. బయోమెట్రిక్ హాజరు తీసుకోవా లని సూచించారు. ప్రతి 30 నిమిషాలకు బెల్ కొట్టాలని, ముగింపుకు 5 నిమిషాల ముందు వార్నింగ్ బెల్ కొట్టాలని సూచించారు. జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాలకు ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర సరఫరా చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. సురక్షిత మంచినీరు సరఫరా చేయాలన్నారు. అత్యవసర వైద్య కేంద్రం ఏర్పాటు చేయాలని వైద్యాధికారికి సూచించారు. పరీక్షా కేంద్రాల్లోకి అభ్యర్థులను నిశిత పరిశీలన తదుపరి అనుమతించాలని, తనిఖీ కొరకు పురుషులకు, మహిళల కు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లడా నికి అనుమతి లేదని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రం ముందర, చీఫ్ సూపరింటెండెంట్ హాలు, పరీక్షా కేంద్రంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. పంచాయతి అధికారులు పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి ఎలాంటి వ్యర్థాలు, పేపర్లు లేకుండా పరిశుభ్రం చేయాలని అన్నారు. ప్రశాంత వాతావరణం కోసం అన్ని కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, అలాగే పరీక్షా కేంద్రం పరిసరాల్లోని జిరాక్స్ కేంద్రాలను మూసే య్యాలని సూచించారు. పరీక్ష సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా, ప్రశాంతంగా పరీక్ష రాసేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ బాక్స్, ఏఎన్ఎం, మందులను అందుబాటులో ఉంచాలన్నారు.అనంతరం ఏర్పాట్లు పై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ నెల 17న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం12.30 నిమిషాల వరకు పేపర్ 1 (జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్) పరీక్ష ( పరీక్షా కేంద్రం గేట్లు ఉదయం 9.30 నిమిషాలకు మూసివేస్తారు, సాయంత్రం 3.00 గంటల నుండి 5.30 నిమిషాలు వరకు పేపర్ -2 హిస్టరీ, పోలిటి అండ్ సొసైటీ పరీక్ష ( పరీక్ష కేంద్రం గేట్లు మధ్యాహ్నం 2.30 నిమిషాల మూసివేస్తారు. ఈ నెల 18 న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12.30 నిమిషాల వరకు పేపర్-3 ఎకానమీ అండ్ డెవలప్మెంట్ పరీక్ష( పరీక్షా కేంద్రం గేట్లు ఉదయం 9.30 నిమిషాలకు మూసివేస్తారు. ఉంటుందని కలెక్టర్ తెలిపారు. టిజిపిఎస్సి గ్రూప్ -3 పరీక్షలు సజవుగా, ప్రశాంతంగా జరిగేలా పగడ్బందీగా చర్యలు చేపట్టాలని సూచించారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు ఉదయం 8:30 నిమిషాల వరకు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నా రు. నిర్దేశించిన సమయం తర్వాత అభ్యర్థులెవరిని పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడరని తెలిపారు. అభ్యర్థులు ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా చెల్లుబాటు అయ్యే ఒరిజినల్ ఫోటో ఐడి కార్డ్ని మాత్రమే పరీక్ష హాల్లోకి తీసుకెళ్లాలి. అన్ని సమాధానాలు బాల్ పాయింట్ పెన్ (నీలం/నలుపు)తో మాత్రమే వ్రాయాలి. సెల్ఫోన్, చేతి గడియారాలు, క్యాలిక్యులేటర్ తో పాటు ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదన్నారు. అభ్యర్థులు టీజీపీఎస్సీ సూచనలు పాటించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలన్నారు. ఈ సమావేశం లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మల్లేశం,కలెక్టరేట్ సూపర్ ఇండెంట్ శివ కుమార్, చీఫ్ సూపరింటెండెంట్స్, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, రూట్ ఆఫీసర్స్, తదితరులు పాల్గొన్నారు.

# బాలల ఈ సమాజానికి అమూల్యమైన సంపద



**వారంతా తమ హక్కుల పై అవగాహన కలిగి ఉండాలి.**
**జిల్లా కలెక్టర్ దివాకర**

**ములుగు ప్రతినిధి ( మన వెలుగు) నవంబర్ 14 :**గురువారం జిల్లా కలెక్టరేట్ లోని ఆడిటోరియం లో జిల్లా సంక్షేమ అధికారి శిరీషఅధ్యక్షతన జాతీయ బాలల హక్కుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ దివాకర మాట్లాడుతూ.. ముందుగా ఈ కార్యక్రమానికి హాజరైన చిన్నారులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ బాలలు ఈ సమాజానికి అమూల్యమైన సంపదని,వారంతా తమ హక్కుల పై అవగాహన కలిగి ఉండాలనీ, అప్పుడే సమాజంలో బాలల పైన హింస తగ్గే అవకాశం ఉంది అని అన్నారు. బాల బాలికలు ఎలాంటి వివక్షకు గురికాకుండా చక్కగా చదువుకొని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించా రు. ములుగు జిల్లా మారుమూల ప్రాంతమైనప్పటికీ ఇక్కడి పిల్లలు చక్కగా చదువుకొని అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని సూచించారు. అనంతరం ఆర్.జె.డి ఝాన్సీ లక్ష్మీ మాట్లాడుతూ.. బాల బాలికలు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకున్న ఎదగాలని, ఈ సమాజం లో ఉన్న మూఢ కట్టుబాట్లను చేరిపివేసి సమాజంలో ఉన్నతం గా అభివృద్ధి చెందాలని సూచించారు.బాలల తమ హక్కు ల పైన అవగాహన కలిగి ఉంటే తద్వారా చట్టపరమైన సహకారాన్ని పొందడానికి వీలుంటుందని అన్నారు. అనంతరం జిల్లా సంక్షేమ అధికారి శిరీష మాట్లాడుతూ... జిల్లాలో ఉన్న పిల్లలంతా సమ్మక్క సారలమ్మ వారసత్వా న్ని పుణికి పుచ్చుకొని ధైర్యంతో సమాజం లో ఎదగాలని అన్నారు.అనంతరం జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఓంకార్ మాట్లాడుతూ..బాలల పరిరక్షణ విభాగము జిల్లా మరియు చైల్డ్ హెల్ప్ లైన్ లో ఆధ్వర్యంలో జిల్లాలో అంది స్తున్న బాలల రక్షణ సేవలను గురించి వివరించారు. అనంతరం ఈ కార్యక్రమం లో ములుగు జిల్లా నుండి జిల్లా, రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో వివిధ అంశాల్లో ప్రతిభ కనబర్చిన చిన్నారులను విచ్చేసిన అతిథుల చేతుల మీదుగా శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందించడం జరిగింది.ఈ కార్యక్రమం లో చిన్నారులు తమ మాట,ఆట, పాటలతో కార్యక్రమాన్ని హోరెత్తించారు. ఆ తదనంతరం జిల్లా బాలల పరిరక్షణ విభాగము ములు గు ఆధ్వర్యంలో రూపొందించిన బాలల హక్కుల పరిరక్షణ చట్టాలపై రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లో సిడిపివోలు మల్లీశ్వరి, ప్రేమలత, ధనలక్ష్మి బాల సదనం సూపరింటెండెంట్ సుమతి, సూపర్వైజర్ రమాదేవి, సిబ్బంది, ఉపాధ్యాయులు,విద్యార్థినీ విద్యా ర్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి ఆత్మహత్య చాలా బాధాకరం

**ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి**

**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్**



**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 14 :**గురువారం ఐఐటీ బాసర కళాశాల సమావేశ మందిరంలో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ గోవర్ధన్ తో కలిసి ఆమె 17 కమిటీల విద్యార్థులతో సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం ఎంతో బాధాకరమని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధనతో పాటు మెరుగైన వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యార్థులంతా సానుకూల దృక్పథంతో ఉండాలని ఉండాలని, సమస్యలు ఏమైనా ఉంటే అధికారులకు తెలియజేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలలో కష్టపడి చదివి 10/10 సాధించి ఐఐటీ లో ప్రవేశాలు పొందారని, ప్రతిభ చూపి కళాశాలకు గుర్తింపు తీసుకురావాలని కోరారు. గతంలో ఇక్కడ చదివిన విద్యార్థులు ప్రస్తుతం ఉన్నత స్థానాల్లో ఉన్నారని తెలిపారు. బాసర ఐఐటీ కి మంచి గుర్తింపు ఉందని విద్యార్థులంతా ఐక్యమత్యంతో ఉండి ఉన్నతంగా ఎదిగి గుర్తింపును నిలబెట్టాలని కోరారు. అనంతరం స్టూడెంట్ ఆక్టివిటీ సెంటర్ లో గల ఆడిటోరియంలో పియుసి విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. మనిషి జీవితంలో హెచ్చుతగ్గులు ఉంటాయని, ధైర్యంగా అధిగమించాలని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు. నూతన ఆలోచనలతో నూతన ఆవిష్కరణలకు అంకురార్పణ చేసే విధంగా మన ఆలోచన విధానం ఉండాలని పేర్కొన్నారు. జిల్లా వివిధ పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులకు ప్రొఫైల్ యాప్ను రూపొందించాలని కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకు సూచించారు. ప్రతిభతో రాణించేందుకు తగిన ప్రణాళికలను రచించుకోవాలని పేర్కొన్నారు. మన ఆలోచన విధానమే మనకు మార్పుకు నాంది పలుకుతుందని తెలియజేశారు. మన చుట్టూ ఉన్న పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఒకరికొకరుగా సహాయ సహకారాలు అందిస్తూ ముందుకెళ్లాలని విద్యార్థులను కలెక్టర్ కోరారు.వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ గోవర్ధన్ మాట్లాడుతూ గత నెల నుండి తీసుకున్న చర్యలను ప్రస్తావించారు. విశ్వవిద్యాలయం అభివృద్ధి కోసం అందరూ భాగస్వాములు కావాలని సూచించారు. విద్యార్థులు, అధ్యాపకులు ఉద్యోగులు పరిపాలన అధికారులు ప్రభుత్వ సహకారాలతో విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కోమల్ రెడ్డి, సెక్యూరిటీ ఆఫీసర్ రాజేష్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రణధీర్ సాగి, అసోసియేట్ డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ నాగరాజు, వివిధ విభాగాల అధికారులు, క్యాంపస్ చీఫ్ సెక్రటరీ ఆఫీసర్ డాక్టర్ రాజేష్, తహసిల్దార్ పవన్ చంద్ర, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు




**నిజామాబాద్ ( మన వెలుగు ) నవంబర్ 14 :**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో గురువారం రోజు బాలల దినోత్సవం పురస్కరించుకొని ఆర్ఎన్బి ఫంక్షన్ హాల్ లో బాలల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ప్రపంచంలోని చాలా దేశాలలో బాలల దినోత్సవంను సంవత్సరంలోని ఏదో ఒక నెలలో బాలల దినోత్సవం నిర్వహిస్తారు. భారత దేశంలో నెహ్రూ పుట్టిన రోజు పురస్కరించుకొని బాలల దినోత్సవాన్ని నిర్వహిస్తా రు దీనిలో భాగంగా గురువారం రోజు కృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో విద్యార్థులు వివిధ రకాల వేషధారణలతో ఆటపాటలతో అందరిని అలరించారు. కొంతమంది విద్యార్థులు సైనిక దుస్తులలో దేశం కోసం సైనికులు ప్రాణాలు వదిలేసినట్టుగా నటించి నటనతో పండించారు. కొంతమంది విద్యార్థులు విద్య బోధనపై వివరిస్తూ అవగాహన కల్పించగ. ఇంకా కొంతమంది విద్యార్థులు ఆటపాటలతో అలరించారు పాఠశాల ప్రిన్సిపల్ జాబిరి మాట్లాడుతూ విద్యార్థులకు పేరెంట్స్ ఎట్టి పరిస్థితుల్లో మొబైల్స్ ఫోన్లు ఇవ్వకూడదని దాని వలన వారి యొక్క భవిష్యత్తు పాడవుతుందని, ఏదైనా హోం వర్క్ ఉంటే దగ్గర ఉండి అప్పటి వరకే మొబైల్లో హోంవర్క్ చేసుకునే విధంగా చూడాలని విద్యార్థులకు మొబైల్ ఫోన్ నుండి దూరంగా ఉంచాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల మేనేజ్మెంట్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**మద్దూర్ ( మన వెలుగు ) నవంబర్ 14 :**భారత మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా మద్దూరు మండలం రేనివట్ల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు నాయక్ మరియు ఉపాధ్యాయులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు నాయక్ మాట్లాడుతు చాచా నెహ్రూ జన్మదినోత్సవం సందర్భంగా బాలల దినోత్సవం జరుపుకుంటామని నేటి తరగతి గదులే దేశ అభివృద్ధి కేంద్రాలని కావున విద్యార్థు లు శ్రద్ధతో చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కోరారు.ఈ సందర్భంగా బాలబాలికలచే నాటిక ప్రదర్శన లు,నృత్య ప్రదర్శనలు, ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు బాలరాజ్, సాయికుమార్, బ్రహ్మయ్య, భాను ప్రకాష్, రాజేష్, రాజశేఖర్,సలాఉద్దీన్, దేవమ్మ లు పాల్గొన్నారు.

## వాజేడు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీ ఏర్పాటు


**ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమ కేంద్రాలుగా మారాలి**



**ములుగు ప్రతినిధి. ( మన వెలుగు) నవంబర్ 14 :** వాజేడు మండల కేంద్రంలో మందకృష్ణ మాదిగ నాయక త్వంలో ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నూతన మండల కమిటీకి ముఖ్య అతిథులుగా బుర్రి సతీష్ మాదిగ మాట్లాడుతూ.. మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు డిసెంబర్ 21న హైదరాబా దులో మాదిగల ధర్మయుద్ధ మహాసభను నిర్వహిస్తున్నాం అందు నిమిత్తము వాడవాడలో గ్రామ గ్రామాల్లో ఉన్న ప్రతి మాదిగ బిడ్డ లు మాదిగల ధర్మయుద్ధ రథయాత్రను నిర్మించడం జరుగుతుంది. అందుకు ప్రతి మాదిగ బిడ్డ ఈ మహాసభకు వచ్చి విజయవంతం చేయాలని కోరుకుంటు న్నాను. ఈ కార్యక్రమానికి ఎన్ఎస్ఎఫ్ ములుగు జిల్లా అధ్యక్షుడు మడిపల్లి శ్యాంబాబు మాదిగ. పేరాల బాలరాం మాదిగ ఏనుగాదుల మొగిలి మాదిగ. నూతన ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చెన్నం స్వామి. ఎం ఎస్ పి మండల అధ్యక్షులు చిట్యాల రాకేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి బలుసు పాటి స్వామి తదితరులు పాల్గొనడం జరిగింది.

## గోవులను తరలిస్తే కఠిన చర్యలు

## మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు



**హైదరాబాద్ ( మన వెలుగు ) నవంబర్ 14 :**అక్రమంగా గోవులను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటా మని మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు తెలిపారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడ బైపాస్ లో మిర్యాలగూడ టాస్క్ ఫోర్స్ పోలీసులు గురువారం విజయవాడ హనుమాన్ జంక్షన్ నుండి హైదరాబాద్ కి అక్రమంగా తరలిస్తున్న 300 గోవులను రక్షించడం జరిగింది. మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో వాటిని మిర్యాలగూడ పరిధిలోని ధర్మపురం,యాదగిరిగుట్ట, శంశాబాద్ లోని అర్హత కలిగిన గోశాలలకు తరలించడం జరిగింది.అదే విధంగా డీసీఎం నెంబర్లు కూడా కొట్టివేయడం జరిగింది. దీనిపై పూర్తి విచారణ చేసి నిందితులను త్వరలోనే పట్టుకుంటామని డీఎస్పీ రాజశేఖర్ రాజు తెలిపారు.

## రైతుల ధాన్యం కొనుగోలులో

## కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



**ముధోల్ ( మన వెలుగు ) నవంబర్ 14 :**లోకేశ్వరం మండలంలోని రైతుల ధాన్యం కొనుగోలు లో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ముధోల్ నియోజకవర్గం సామాన్యయ సభ్యుడు సాయికుమార్ మండిపడ్డాడు గురువారం లోకేశ్వరం మండలంలో ని అబ్దుల్లాపూర్ ధాన్యం కొనుగోలులో ఇబ్బందులను రైతులను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కోసి 45 రోజులైనా కొనుగోలు చేయకపోవడం అన్యాయమన్నారు వెంటనే కొనుగోలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు

**డబుల్ ఇంజన్ సర్కార్ తోనే అభివృద్ధి సాధ్యం**

**ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్**



**ముధోల్ ( మన వెలుగు ) నవంబర్ 14 :**డబుల్ ఇంజన్ సర్కార్ తోనే అభివృద్ధి సాధ్యమవుతుంద ని ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అన్నారు. గురువారం మహారాష్ట్రలోని నాయగావ్ బిజెపి అసెంబ్లీ అభ్యర్థి రాజేష్ సంబాజీ తరపున ప్రచార పర్వాన్ని చేపట్టిన బాలాపూర్ గ్రామంలో ప్రచారం చేపట్టారు కాంగ్రెస్ మోస పూరిత వాగ్దానాలు ప్రజల నమ్మవద్దని తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి 400 హామీలతో గద్దెనక్కి ప్రజలను మోసం చేశారన్నారు.

## వరుస గ్రామంలో పాఠశాల తనిఖీ చేసిన ఎంఈఓ



**ముధోల్ ( మన వెలుగు ) నవంబర్ 14 :** మండలంలోని బోల్సా ప్రాథమిక పాఠశాలను గురువారం మండల బి నరేందర్ తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ ఉపాధ్యాయులు హాజరు శాతం పరిశీలించారు మరుగుదొడ్ల పరిశుభ్రత తాగునీటి సౌకర్యం తదితర పరిశీలించారు. మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాలు వండి పెట్టాలని సూచిం చారు విద్యార్థుల హాజరు శాతం పెరిగే విధంగా ప్రయత్నం చేయాలన్నారు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల సిబ్బంది విద్యార్థులు తదితరాలు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఆటో డ్రైవర్ అలసత్వం లేని మానవత్వం



**జగిత్యాల ( మన వెలుగు ) నవంబర్ 14 :** జగిత్యాల పట్టణ టాక వీధిలో ఓ గుర్తు తెలియని వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉండడం గమనించిన ఆటో డ్రైవర్ శ్రీనివాస్ అతని పరిస్థితిని చూసి కలత చెంది అతనికి సహాయం చేసేవారు ఎవరు లేరు అని అర్థం చేసుకొని , పడి ఉన్న వ్యక్తి ఆరోగ్య పరిస్థితి సరిగాలేదని గమనించి వెనువెంటనే 108 అంబులెన్స్ కి ఫోన్ చేసి ప్రభుత్వ సివిల్ ఆస్పత్రిలో ఎమర్జెన్సీ వాడుకు తీసుకొనివెల్లగా డ్యూటీ డాక్టర్ సంబంధిత పరీక్షలు చేసి అడ్మిట్ చేసుకున్నారు. గుర్తు తెలియని వ్యక్తి కావడంతో 108 లో చేరుకున్న వ్యక్తి వివరాలు సేకరించడానికి ఓ ఇద్దరు పోలీస్ కానిస్టేబుళ్లు ఆస్పత్రికి చేరుకొని ఆ పేషంట్ ను భవన నిర్మాణ కార్మికునిగా గుర్తించారు. సమయానికి ఆ అపరిచిత వ్యక్తిని ఆసుపత్రిలో చేర్పించిన ఆటో డ్రైవర్ శ్రీనివాసులు పోలీసులు విషయం తెలిసిన వ్యక్తులు అభినందించారు.

## ధాన్యం కొనుగోలుకు చర్యలు చేపడతాం ఆర్డిఓ కోమల్ రెడ్డి



**ముధోల్ ( మన వెలుగు ) నవంబర్ 14 :** కుంటాల మండలంలోని ధాన్యం కొనుగోలుకు చర్యలు చేపడతామని బైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి రైతులకు సూచించారు ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు చేయడం లేదని గురువారం లోకేశ్వరం మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామానికి చెందిన రైతులు ఉంటాల మండలం అర్లి ఎక్స్ రోడ్డు వద్ద ధర్నా చేపట్టారు ఈ విషయం తెలుసుకున్న ఆర్డీవో అక్కడికి చేరుకొని ఎలాంటి సమస్యలు లేకుండా కొనుగోలుకు చర్యలు చేపడతామని రైతులకు హామీ ఇచ్చారు దీంతో రైతులు ధర్నాను విరమించారు

## హై స్పీడ్ ఇంటర్నెట్ వాడే వాళ్లకు బ్యాడ్ న్యూస్.. ఈ ముప్పు ఎక్కువేనంట!



హైస్పీడ్ ఇంటర్నెట్‌కు, ఊబకాయానికి సంబంధం ఉందంటున్నారు ఆస్ట్రేలియాకు చెందిన పరిశోధకులు. అధిక ఇంటర్నెట్ స్పీడ్‌తో ఊబకాయులు పెరుగుతున్నారని వీరు ఒక అధ్యయనంలో గుర్తించారు. : హైస్పీడ్ ఇంటర్నెట్‌కు, ఊబకాయానికి సంబంధం ఉందంటున్నారు ఆస్ట్రేలియాకు చెందిన పరిశోధకులు. అధిక ఇంటర్నెట్ స్పీడ్‌తో ఊబకాయులు పెరుగుతున్నారని వీరు ఒక అధ్యయనంలో గుర్తించారు. మోనాష్ బిజినెస్ స్కూల్‌కు చెందిన పరిశోధకులు పలు సంవత్సరాల హౌజ్‌హోల్డ్, ఇన్‌కం అండ్ లేబర్ డైనమిక్స్ ఇన్ ఆస్ట్రేలియా(హెచ్ఐఎల్‌డీఏ) డాటాను విశ్లేషించి ఈ విషయాన్ని తేల్చారు.%2006 నుంచి 2019 మధ్యకాలంలో హైస్పీడ్ ఇంటర్నెట్ వినియోగం ఆస్ట్రేలియా వ్యాప్తంగా విస్తరించిందని, అదే విధంగా జనంలో నిశ్చల జీవనశైలి కూడా పెరిగిందని పరిశోధకుడు డాక్టర్ క్లాస్ అకెర్‌మాన్ తెలిపారు. అధిక స్పీడ్‌తో ఇంటర్నెట్ అందుబాటులో ఉండటం వల్ల ప్రజలు ఎక్కువ సమయం స్క్రీన్లకు అతుక్కుపోతున్నారని, ఫలితంగా వారిలో డబ్ల్యూహెచ్ఓ సూచించిన మేరకు శారీరక శ్రమ ఉండటం లేదని చెప్పారు. పైగా ఎక్కువ సేపు స్క్రీన్ చూస్తూ ఉండటం వల్ల చిరుతిళ్లు ఎక్కువగా తింటున్నారని, దీంతో వారి కేలరీ ఇన్‌టేక్ పెరుగుతున్నదని తెలిపారు.

# నల్లమలలో జంగిల్ సఫారీ..

# అందమైన అడవులు, వన్యమృగాలు.. ఇంకెన్నో అద్భుతాలు






**జులై ఆగస్ట్ నెలలు మినహా మిగతా రోజులలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సఫారీ అందుబాటులో ఉంటుంది. ఒకేసారి ఆరుగురిని వాహనంలో తీసుకెళ్తారు.నల్లమల లో జంగిల్ సఫారి.అడవులు,అడవి జంతువుల గురించి వినడమే తప్ప ప్రత్యక్షంగా చూడాలని కలలు కనే వారి కోసం ఏ.పి ఫారెస్ట్ అండ్ ఏ.పి ఎకో టూరిజం శాఖలు సంయుక్తంగా దోర్నాల-శ్రీశైలం రోడ్డులోని తుమ్మలబయలు వద్ద జంగిల్ సఫారీని ప్రారంభించింది. రెండు గంటల పాటు సాగే ఈ సఫారీలో ఎన్నో మధురస్మృతులు మీ సొంతం చేసుకోవచ్చు.పెద్ద పులి మీ ప్రక్కనుండే వెళ్ళొచ్చు, చిరుత పులి మీ వాహనం పై దూకవచ్చు, ఎలుగు బంటి వెక్కిరించవచ్చు,మూషిక జింక మురిపించవచ్చు. అంతటి అద్భుత అవకాశాన్ని మీకు కల్పిస్తుంది తుమ్మలబయలు లోని నల్లమల అడవులు జీవవైవిధ్యానికి చిరునామ. ఎత్తైన కొండలు, పాతాళాన్ని తలపించే లోయలు ,మహావృక్షాలు, ఔషద మొక్కలు,పచ్చికబయళ్ళు, పారే శెలయేళ్ళు, వన్యప్రాణులు, కరమృగాలు, పక్షులు ,కీటకాల తో పాటు వేలాది జీవజాతులతో అలరారే అందమైన అడవి.**

నల్లమల అడవి సుమారు 10 వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో కృష్ణా -పెన్నా నదుల మధ్య ప్రాంతంలో విస్థరించి ఉంటుంది.తూర్పు కనుమలలో నల్లమల అడవులు ఒక భాగం. పల్నాడు జిల్లా లోని గుత్తికొండ నుండి నల్లమల అడవులు ప్రారంభమౌ తాయి. నల్లమల మధ్యభాగం లోని నాగార్జునసాగర్ – శ్రీశైలం టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ దేశంలోనే రెండవ అతిపెద్ద పులుల అభ్యయారణ్యం. దీనిపరిధి సుమారు 3 వేల ఐదు వందల చదరపు కిలోమీటర్లు. ఇక్కడ దాదాపుగా 73 వరకు పులులు వందల సంఖ్యలో చిరుత పులులు,ఎలుగుబంట్లు ఉన్నాయని ఫారెస్ట్ అధికారులు తెలియజేశారు. నల్లమలమరోవైపు నల్లమల అభయారణ్యంలో జీవ వైవిధ్యంపై శాస్త్రవేత్తల పరిశోధనలు జరుపుతున్నారు. సున్నిపెంటలోని బయోడైవర్సిటీ కేంద్రంగా ఈ పరిశోధనలు సాగుతున్నాయి. గత కొంత కాలంగా నల్లమలలో వన్యప్రాణుల సంతతి పెరుగుతూ వస్తోంది. దట్టమైన అడవులు కూడా విస్తరిస్తున్నాయని రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. ప్రపంచం లో మరెక్కడా లేనటువంటిది,కేవలం నల్లమల అడవులలో మాత్రమే కనిపించే అరుదైన మూషిక జింక నల్లమల అడవుల ప్రత్యేకం.ఇవి మూడు సెంటీమీటర్ల నుండి ఎనిమిది సెంటీమీటర్ల వరకు పెరుగుతాయి.రెండు నుండి మూడు కిలోలు మాత్రమే బరువు పెరుగుతాయి.వీటిని అధికారులు అంతరించిపోయిన జాతిగా నమోదు చేశారు.ఐతే అనూహ్యంగా గడచిన ఐదేళ్ళలో తొలిసారి మూషిక జింకలను మళ్ళీ గుర్తించారు.ఇంకా జింకలు ,కణితి లు, సాంబార్ డీర్ లు ,దుప్పులు ,కొండగొర్రెలు ఇక్కడ ఆవాసం ఏర్పరచుకొన్నాయి.

నల్లమలలో అత్యంత అరుదైన శ్రీలంకన్ ఫ్లైయింగ్ స్నేక్, అరుదైన జాతికి చెందిన గద్ద లను ,వందలాది రకాల సాలీడు లను మరెన్నో రకాల అరుదైన కీటకాలను శాస్త్రవేత్తలు నల్లమల అభయారణ్యంలో కనుగొన్నారు.వీటిలో మెటోక్రొమాస్‌టిస్ నైగ్రోఫి యొరేటో, మారస్ శ్రీశైల యెన్సిస్(సాలీడు), నాగార్జునసాగర్ రేజర్(పాము), స్లెండర్ కోరల్ స్నేక్ (పాము), ఫ్రీనికస్ ఆంధ్రాయెన్సిస్(సాలీడు), పోయిసిలోథీరియా నల్లమలైయెన్సిస్(సాలీడు), సిరాప్టిరస్ లాటిప్స్ (కీటకాలు), డారిస్టీన్స్ రోస్ట్రాటస్(గొల్లభామ), శ్రీలంకన్ ఫ్లైయింగ్ స్నేక్, టు స్పాటెడ్‌బార్బ్ అనే అరుదైన చేప, నీటి పిల్లులు, కొండ గొర్రెలు ముఖ్యమైనవి. నల్లమలలో మొత్తం సుమారు 55 క్షీరద జాతులు,200 పైగా పక్షుల రకాలు, 18 రకాల ఉభయచర జీవులు, సరీసృపాలు, లక్షకు పైగా కీటక జాతులు ఉన్నాయి.ఇంతటి సుందరమైన నల్లమలలో విహరించి సందర్శకులకు అడవుల ప్రాముఖ్యత పర్యావరణ పరిరక్షణ గురించి తెలుసుకోవడం తో పాటు వారికి వినోదం , విజ్ఞానం కూడా అందించాలనే లక్ష్యంతో అటవీ శాఖ, ఆంధ్రప్రదేశ్ ఎకో టూరిజం సంయుక్తంగా ఏర్పాటు చేసిందే తుమ్మలబయలు లోని జంగిల్ సఫారీ. జులై ఆగస్ట్ నెలలు మినహా మిగతా రోజులలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సఫారీ అందుబాటులో ఉంటుంది. ఒకేసారి ఆరుగురిని వాహనంలో తీసుకెళ్తారు. ఆరుగురికి కలిపి ప్యాకేజీ ధర రూ.2400గా ఉంది. సందర్శకులు ఆన్ లైన్ లో గానీ,ఆఫ్ లైన్ లో గానీ టికెట్లు పొందవచ్చు.

# హనీమూన్‌కు వెళ్లాలనుకుంటే..

# ఈ అందమైన దేశాలున్నాయి





కొత్తగా పెళ్లైన జంటలు సమ్మర్లో హనీమూన్ వెళ్లాలనుకుంటున్నారా? విదేశాల్లో విహరించాలని ప్లాన్ చేస్తున్నారా.. అయితే ప్రపంచంలోనే ఈ సుందర ప్రదేశాల్లో మీకు నచ్చిన వాటిని సెలెక్ట్ చేసుకోండి.. మీ పార్ట్నర్‌తో రిలేషన్‌ను మరింత స్ట్రాంగ్‌గా మార్చుకోండి..

వేసవిలో హనీమూన్‌కు వెళ్లాలనుకుంటే.. ఈ అందమైన దేశాలున్నాయి కదా..!

నూతన వధూవరులు లేదా జంటలు వేసవిలో విదేశీ టూర్ ప్లాన్ చేస్తున్నట్లయితే ఇక్కడ పేర్కొన్న దేశాలను ఒకసారి పరిశీలించండి. ఈ దేశాల్లో మీ ఏకాంతానికి లోటుండదు. అలాగే అవి మీ ప్రియమైనవారితో పాటు మిమ్మల్నీ మంత్రముగ్ధులను చేస్తాయనడంలో సందేహం లేదు. అక్కడి సందర్శనా స్థలాలు, ఉత్కంఠభరితమైన సహజ దృశ్యాలు, రోమన్ ఆర్కిటెక్చర్, శృంగారభరితమైన ప్రదేశాలు మిమ్మల్ని మరింత రెచ్చగొడతాయి. ఆ దేశాలేవో ఇక్కడ చూద్దాంపదండి.

ఇటలీ..ప్రపంచంలోని అత్యంత శృంగారభరితమైన గమ్యస్థానాల్లో ఇటలీ ఒకటి. ఇది ఐరోపాలోని అద్భుతమైన దేశం కూడా. ఇది నూతన జంటల ఏకాంతానికి తగిన ప్రదేశంగా చెప్పవచ్చు. ఇటలీలోని వెనిస్, మిలన్, ఫ్లోరెన్స్ వంటి అద్భుతమైన నగరాలు శృంగారభరితమైన గమ్యస్థానాలను కలిగి ఉంది.

మీరు భారతదేశం వెలుపల హనీమూన్ గురించి ఆలోచిస్తుంటే తప్పకుండా ఇటలీని ఎంచుకోవచ్చు. అలాగే, మే నుండి సెప్టెంబర్ వరకు ఇటలీని సందర్శించడానికి ఉత్తమ సమయం. ఢిల్లీ లేదా ముంబై నుండి ఇటలీకి నేరుగా వెళ్లొచ్చు.

గ్రీస్..గ్రీస్..గ్రీస్‌లో సుమారు 6 వేల వరకు అద్భుతమైన దీవులు ఉన్నాయి. వాటిల్లో 227 మాత్రమే నివాసయోగ్యమైనవి. అక్కడి క్రిస్టల్ క్లియర్ బీచ్‌లు, ఎత్తైన పర్వతాలు, బహుసుందరమైన రిసార్టులు, పురాతన శిధిలాలు తప్పకుండా ఆకట్టుకుంటాయి.

దీంతో ఈ ప్రదేశం కొత్త దంపతులకు విహరించడానికి చెప్పుకోదగ్గ విధంగా ఉంటుంది. ఇక్కడ ప్రైవసీ కోరుకునేవారికి ఎలాంటి ఇబ్బందులు ఉండవు. ఇది కూడా మే నుండి సెప్టెంబర్ వరకు సందర్శించడానికి ఉత్తమంగా ఉంటుంది. అక్కడ ఏథెన్స్, పార్థినాన్, మెటియోరా, మ్యూజియాలు, ప్లాకా, టెంపుల్ ఆఫ్ హెఫెస్టస్ ప్రధాన ఆకర్షణలు.

**స్పెయిన్..**

స్పెయిన్..స్పెయిన్ అన్యదేశ బీచ్‌లు, మంచు పర్వతాలు, ఆహ్లాదకరమైన రాత్రులకు ప్రసిద్ధి చెందింది. అక్కడ అనేక సందర్శనీయ ప్రదేశాలను చూడొచ్చు. స్పెయిన్‌లో మీ ప్రియమైనవారితో కలిసి లగ్జరీ హోటళ్లు లేదా రిసార్ట్‌ల్లో విడిది చేస్తే జీవితాంతం గుర్తుండిపోయే మధురక్షణాలు సొంతం చేసుకోవచ్చు. అవి జంటల విడిదికి సరైనవి. స్పెయిన్‌లోని ప్రతి టూరిస్ట్ స్పాట్ అద్భుతమైన డిజైన్, ఆర్కిటెక్చర్‌లు కలిగి ఉంటాయి. ఇది మే నుండి జూలై వరకు సందర్శించవచ్చు. అక్కడ టెనెరిఫే, కానరీ ఐలాండ్, మాడ్రిడ్, టోలెడో, కోస్టా గలీసియా, అలికాంటే ప్రధాన ఆకర్షణలుగా ఉన్నాయి. వాటిని తప్పక సందర్శించండి. (

**స్విట్జర్లాండ్..**

స్విట్జర్లాండ్..ప్రపంచంలోని అత్యంత ఆకర్షణీయమైన విదేశీ గమ్యస్థానాల్లో స్విట్జర్లాండ్ ముందువరుసలో ఉంటుంది. అది అద్భుతమైన ప్రకృతి దృశ్యాలకు, మైమరపించే హిమాలయ పర్వతాలకు ప్రసిద్ధి చెందింది. దీంతో ఇక్కడ హనీమూన్ చేసుకోవాలనుకునే జంటలు చాలా మంది ఉంటారు. అలాగే స్విట్జర్లాండ్ అద్భుతమైన సాహసయాత్రలకు కూడా పేరుగాంచింది. అక్కడ ట్రెక్కింగ్, మౌంటెనింగ్, బైకింగ్ వంటి సాహసాలు చేయొచ్చు.ఇది జూన్ నుండి సెప్టెంబర్ వరకు గొప్ప వీక్షణలను కలిగి ఉంటుంది. చూడాల్సినవాటిల్లో లూసర్న్ మ్యూజిక్ ఫెస్టివల్, జెనీవా, జ్యూరిచ్, లౌసాన్‌ను అస్సలు మిస్ చేసుకోవద్దు.

**లండన్..**

లండన్..ఇంగ్లండ్ రాజధాని లండన్ కొత్త దంపతులకే కాకుండా ఎవరికైనా ఇట్టే నచ్చుతుంది. ఈ నగరం ప్రధానంగా అనేక రోమన్ శైలి భవనాలను కలిగి ఉండటంతో చూడముచ్చటగా ఉంటుంది. ఇది ఏటా 15.3 మిలియన్ల అంతర్జాతీయ సందర్శకులను ఆకర్షిస్తుంది. దీంతో ఇది విదేశీ గమ్యస్థానాల్లో ఎలా ఉంటుందో మీరే అర్థం చేసుకోవచ్చు.